**మణుగూరు సెప్టెంబర్ 25 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రేణుక అక్షర మహిళా సంఘం డిమాండ్ చేస్తూ ఓ వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అవినీతి అక్రమాలు నిరోధించాలని కమిషనర్‌కి సమర్పించిన నివేదికలో వారు డిమాండ్ చేశారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యత లేవని సిసి రోడ్ల పనుల్లో నాణ్యత లేకుండా నిధులు దుర్వినియోగం అయినట్లు వాళ్లు వినతిపత్రంలో డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు ఉండటం లేదని దీనిపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణ కొరవడిందని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టులు కచ్చితంగా పాటించే విధంగా మున్సిపల్ శాఖ ప్రత్యేక చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. మణుగూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను మహిళా సంఘం పర్యవేక్షించి కమిషనర్కు నివేదిక సమర్పించారు. అలాగే వర్షాకాలం కావడంతో ఎక్కడ చూసినా డ్రైనేజీలు కాలువలు మురుగు వాసన దుర్గంధం వెదజల్లుతుందని వారు కమిషనర్‌కు నివేదికలో కోరారు. పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలనివార్డులలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. అలాగే రాజీవ్ గాంధీ నగర్ లో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించిన అభివృద్ధి పనులు త్వర త్వరగా ముగించే విధంగా సంబంధిత కాంట్రాక్టులపై ఒత్తిడి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మణుగూరు మున్సిపాలిటీలో పరిధిలో జరిగిన సిసి రోడ్ల నిర్మాణం పై విచారణ జరిపించి గుత్తేదారులపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై త్వరలో క్వాలిటీ కంట్రోల్ అధికారులకు మున్సిపల్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారి పేర్కొన్నారు. జరిగిన అభివృద్ధి పనులపై విచారణ చేపట్టను పక్షంలో మహిళా మం డల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఆమరణ దీక్ష చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కోరి శ్యామల, రెడ్డి బోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత, డాకూరి సౌజన్య, కన్నాపురం శైలజ, పూనెం సరోజ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయను..తప్పులు చేసేవారిని వదలను

**రాజకీయ ముసుగులో నేరాలు సహించేది లేదు**

**గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులే**

**తనతో సహా అందరిపైనా రకరకాల కేసులతో వేధింపులు**

**వైకాపా అరాచకానికి పరాకాష్టగా నాటి పాలన**

**అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చలో సీఎం చంద్రబాబు**



**అమరావతి,సెప్టెంబర్25(నినాదం):** తను ఎలాంటి తప్పు చేయనని, తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ఠ అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు- తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు- గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టా రంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?" అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇకపోతే మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టింగ్‌లు పెట్టి అవమానిస్తారా? ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8-10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు- చేసి మహిళల రక్షణ పట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్‌లోనూ ఫోటోలు పెట్టి ఎక్స్ పోజ్ చేస్తాం' అని వార్నింగ్ ఇచ్చారు.సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు సీఎం. కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి వెళ్లిపోయారన్నారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారని.. తన భర్త జగన్ కారు కింద చనిపోలేదని, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని చెప్పించారన్నారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలు ట్రాక్టర్లతో తొక్కించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టంగా చెబుతున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలని.. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలని ఆకాంక్షించారు. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారని.. దీనిపై అప్పటి గవర్నర్‌కు, కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
AVANIGADDA
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
26.12.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground floor, Door No: 3-923,
Avanigadda Panchayat,
Nagayalanka Road, Krishna District,
Pin – 521121, Andhra Pradesh State.
Phone No - 08671273706,
09188904210, 08138911194.
Email id : mgava2511@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి

**తిరుమల,సెప్టెంబర్25(నినాదం):** ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ గురు వారం మధ్యాహ్నం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కుకుని దర్శించుకు న్నారు .

# అసెంబ్లీలో బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి,సెప్టెంబర్25(నినాదం):** గత ప్రభుత్వ హయాంలో జగన్‌ను సినీ ప్రముఖులు కలిసిన అంశంపై ఏపీ అంసెబ్లీలో మాటల యుద్ధం జరిగింది. కామినేని శ్రీనివాస్ బాలయ్యల మధ్య మాటల యుద్ధం చోటు- చేసుకుంది. లా అండ్ ఆర్డర్‌పై మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. అపట్లో జగన్ ఇంటికి కొంత మంది సినీ ప్రముఖులు వచ్చారు. అప్పుడు జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని.. సినీ ఆటోగ్రఫీ మంత్రిగా ఉన్న పేర్ని నాని కలిసి చెప్పారు. నేను ఇంత మందిని తీసుకొస్తే ఆయన ఎందుకు రావడం లేదని చిరంజీవి చాలా గట్టిగా అడిగిన తరువాత జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారని కామినేని చెప్పారు. అంటే చిరంజీవి హాల్‌లో కూర్చుని గట్టిగా మాట్లాడిన తరువాత జగన్ పై నుంచి కిందకు వచ్చి.. వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇచ్చి వాళ్లతో మాట్లాడి.. వెనక్కి పంపించారని ఆయన ప్రస్తావించారు. ఇంతలో కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలను బాలకృష్ణ ఖండించారు. ఆయన అన్నీ అసత్యాలు చెబుతున్నారని బాలకృష్ణ అన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడటం వల్లే జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారన్నది పచ్చి అబద్ధమన్నారు. సైకోని ఇండస్ట్రీ నుంచి కొందరు కలవడానికి వెళ్లినప్పుడు చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ వచ్చారు అనడం అబద్ధం. గట్టిగా ఎవ్వరూ అడగలేదు. సినిమా ఇండస్ట్రీ మినిస్టర్‌ను కలవమన్నారు. చిరంజీవి గట్టిగా అడగడం వల్లే జగన్ వచ్చాడట.. అలా ఎవ్వరూ అడగలేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే కామినేని చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా అడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు.కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమే అని చెప్పిన బాలకృష్ణ.. కూటమి ప్రభుత్వంలోనూ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తయారు చేసిన లిస్ట్ లో తనది 9వ పేరుగా ముద్రించారన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు

**విజయవాడ, సెప్టెంబర్ 25 (నినాదం):** దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది. మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతి రూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందు వల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షస సేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది.శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు.. అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.ఇంద్రకీలాద్రిపై



వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ ఆలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.

**నాలుగవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు**

ఇంద్రకీలాద్రిపై వరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు- భకుత్తలకు అవసరమైన కనీస అవసరాలతో పాటు- మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు- ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

**అమ్మవారికి వేడుకగా కుంకుమార్చనలు**

హిరణ్యవర్ణాం హరిణీమ్ అంటూ అమ్మవారిని భక్తులు విశేషంగా అర్చిస్తున్నారు. దసరా నవరాత్రుల వేళ బెజవాడ దుర్గమ్మకు పద్మప్రియే, పద్మినీ పద్మ హస్తే, పద్మాలయే అంటూ పూజలు చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహం కోసం కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు చేస్తున్నారు. బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు- కుంకుమలంటే ఎంతో ప్రీతికరం...అందుకే అమ్మవారి ఆరాధనలు, కుంకుమ పూజలకు ఎంతో విశిష్టత ఉంది... ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో అనునిత్యం కుంకుమ పూజలు జరుగుతునే ఉంటాయి....దసరా ఉత్సవాల్లో మరింత విశేషంగా ఈ పూజలు ఏర్పాటు- చేశారు. ప్రతిరోజు బృందాలుగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఆలయ అర్చకస్వాములు ఉభయ దాతలతో కుంకుమార్చనలు చేయించారు. భక్తులు విశేష సంఖ్యలో కుంకుమ పూజలకు తరలి రావడంతో దేవస్థాన అధికారులు పూజలకు ఏర్పాట్లు- చేశారు. అమ్మవారి ప్రీత్యర్థం భక్తులు కుంకుమ పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉభయ దాతలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని అయిన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం వల్ల మహిళలు ఆజన్మాంతం సకల సౌఖ్యాలతో దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లుతారని వేద పండితులు వివరించారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలతో పాటు తమ భక్తప్రపత్తులు చాటుకున్నారు.. కుంకు మార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

**గెరప్పా..రప్పా అంటూ చేస్తున్న వ్యాఖ్యలు దుర్మార్గం**

**సంఖ్యాబలం లేకుండా విపక్షహోదా ఎలా కోరుతారు**

**ఎన్టీఆర్ హయాం నుంచి రాజకీయాల్లో ఉన్నాం**

**అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవేదన**



**అమరావతి,సెప్టెంబర్25(నినాదం):**వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న 'రప్పా రప్పా' డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు. వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హోదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హోదాను స్వయంగా వదులుకున్నారని గుర్తు చేశారు. జగన్ మాత్రం సంఖ్యాబలం లేకున్నా ప్రతిపక్ష హోదా అడగటమేంటని ప్రశ్నించారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలు కోస్తాం... రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.... ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరాగాంధీ వంటి మహనాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు- ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు.

ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకు రారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంతమంది సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్ లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకు వెళ్లారు.... ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలని అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు. అందుకనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

# గత వైకాపా పాలనలో అరాచకం

**తనపై 17 కేసులు..అందిరపైనా కేసులే**

**నక్సల్స్ క్లెమోర్ మైన్స్ పేల్చిన బతికా**

**అదంతా శ్రీవారి అనుగ్రహమని చెప్పాల్సిందే**

**రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రాణాలు పోయినా ఫర్వాలేదు**

**అసెంబ్లీలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం**



**అమరావతి,సెప్టెంబర్25(నినాదం):** గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులేనని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో తనపై ఎప్పుడూ ఎవరూ కేసులు పెట్టలేదని, ఏ తప్పూ చేయను కాబట్టే కేసులు పెట్టేందుకు భయపడతారని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ తప్పు చేయనని, న్యాయబద్ధంగా సరిగ్గా ఉంటానని చెప్పారు. ఎవరైనా తప్పులు చేస్తే మాత్రం వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామన్నారు. నావి కక్ష రాజకీయాలు కావని గుర్తుపెట్టుకోవాలి. అలిపిరి వద్ద నా కారును మావోయిస్టులు పేల్చారు. నాతోపాటు- కారులో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. 23 క్లెమోర్ మైన్స్ పేల్చినా కూడా నేను బయటపడ్డాను. తుపాకీతో సమస్యలు పరిష్కరిస్తామనడం సరికాదని పోరాడాను. తాను బతకడం శ్రీవారి అనుగ్రహమని అన్నారు. పేలుడు తరవాత స్ట్రెచర్‌పై ఉన్న తాను ఏంజరిగిందంటే నక్సల్స్ దాడి అని చెప్పారు. అందుకే వారు జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చాను. పోరాడితే నాపై దాడి చేసే పరిస్థితి. కానీ, నేను భయపడలేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం నా ప్రాణాలు పోయినా ఫర్వాలేదని కష్టపడ్డాను. రాయలసీమ రత్నాల సీమగా మారుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పార్టీలు ఉండాలి. కూటమి ప్రభుత్వం పద్ధతి ప్రకారం పని చేస్తోంది. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెడతాం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం. 2027 నాటికి ప్రపంచంలో భారత్ నెంబర్ వన్‌గా ఉంటుంది. భారత్‌లో నంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ ఉండాలన్నదే తన లక్ష్యం అన్నారు. ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండాలనేది ప్రభుత్వ సంకల్పం. రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయడం తెదేపా విధానం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందామని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై 17 కేసులు పెట్టారు. నాపై ఎందుకు కేసులు పెట్టారని అడిగితే సమాధానం ఉండదు. కేసు వివరాలు వాట్సప్‌లో పంపిస్తామనడం అరాచకాలకు పరాకాష్ట. లోకేశ్, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, ధూళిపాళ్లపై కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 66 కేసులు పెట్టారు. తెదేపా కార్యకర్తలపై 2500కుపైగా కేసులు పెట్టారు. పులివర్తి నానిపై 31, చింతమనేని ప్రభాకర్‌పై 40కి పైగా కేసులు పెట్టారు. ఎవరితోనూ పరుషంగా మాట్లాడని నిమ్మల రామానాయుడుపై 20 కేసులు, దేవినేని ఉమపై 27, ఆంజనేయులుపై 16, అయ్యన్నపై 14, బీటెక్ రవిపై 14, కూన రవికుమార్‌పై 15, కాల్వ శ్రీనివాసులపై 14 కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును జైలులో చిత్రహింసలకు గురి చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిని 45 సార్లు అరెస్టు చేశారు. రాజధాని మహిళా రైతుల ఇళ్ల బాత్రూమ్‌లపై డ్రోన్‌లు ఎగురవేశారు. న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. రాష్ట్రం నుంచి అనేకమంది పారిశ్రామికవేత్తలు పారిపోయారు. సింగపూర్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేశారు. భయపెట్టారు. అయినప్పటికీ.. రాజధాని మాస్టర్‌ప్లాన్ ఉచితంగా ఇవ్వడానికి సింగపూర్ ప్రతినిధులు అంగీకరించారు.

# ఉద్యోగుల సమస్యలపై మండలిలో వాడీవేడీ చర్చ

**జీపీఎఫ్ సొమ్మును దారిమళ్లించిన గత వైకాపా ప్రభుత్వం**

**బకాయిలు దశలవారిగా చెల్లిస్తున్నామన్న మంత్రి కేశవ్**

**ఆర్థిక మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బొత్స వాకౌట్**

**అమరావతి,సెప్టెంబర్25(నినాదం):** పీఆర్సీ పునర్నిర్మాణం, బకాయిల చెల్లింపు అంశాలపై ఏపీ శాసనమండలిలో వాడీవేడిగా చర్చ సాగింది. వైకాపా ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మునూ వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు.ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.



# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

ఎడిటోరియల్

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఏ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులాడుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# సత్యమెప్పుడూ కఠినమే!

సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది.వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా- చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.



### మడమ తిప్పని తెలంగాణ సాయుధ పోరాట

# యోధురాలు చాకలి ఐలమ్మ

**(సెప్టెంబరు 26న 130వ జయంతి సందర్భంగా)**

తెలంగాన సాయుధ పోరాటంలో మడమ తిప్పని పోరాట యోధురాలు ఆమె.ధీశాలి.గుండె దైర్యము గల వీరనారి చిట్యాల ఐలమ్మ .వీరు సెప్టెంబరు 26, 1895 న జన్మించారు. చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందిన తెలంగాణా వీరవనిత. సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్య శాలి. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.



అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని బీసీ కులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. అందులో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకక అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్రనాయకులతో పాటు అయిలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది.అయిలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్‌ముఖ్ పట్వారిని పిలిపించుకొని, అయిలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, వండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్‌ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పువచ్చింది. రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్‌ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు. ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు.'ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైట్కర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు నిర్మించారు.వారి జయంతిని అధికారికముగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికముగా ఉత్తర్వులు జారీ చేసింది..వారి పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి.వారి చరిత్ర ని ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలి.కామిడి సతీష్ రెడ్డి జడలపేట, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.(సెప్టెంబరు 26 న చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా)

తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
9848445134

### యధాతథంగా

# ఇసుక వ్యాపారం

**దాడులకు చలించని అక్రమార్కులు**

ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారు లకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచుకుంటున్నారు.ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల, బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జంధాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కొ ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు



హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమానా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకోకుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదితీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు.. ప్రస్తుతం గంగలో నుంచి కూలీల ద్వారా ఇసుకను తీసుకువచ్చి గంగనది తీరంలో మైదాన ప్రాంతంలో డంపులను ఏర్పాటు చేస్తున్నారు.దీంతో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇసుకను అక్రమంగా తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆ వైపుగా చూడకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ పెన్‌గంగాను తోడేయం మానడం లేదు.

# ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలు

**సాగు పెరిగినా.. దక్కని గిట్టుబాటు ధరలు**

రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4-5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల



కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు. మొత్తంగా దిగుబడులు పెంచిన కర్నూలు రైతులు ధరలు లేక డీలా పడ్డారు.

# శ్రీశైలం, సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిటలాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా



చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.



## పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

మంజూరైన ఇళ్లకు రూ. 5 లక్షలతో నిర్మాణం జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేసే వారి మన్ననలు పొందాలని తెలిపారు. ఇంటి నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇళ్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గాని ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచించారు.

**పోషణ మాసం... అక్షరాభ్యాసం**

మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతం, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, మహదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ణయించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఈడీ ఎంటర్

నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారు. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమ్రత.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.

## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం

'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ పారిశ్రామిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమ్మేళన, అంతర్జాతీయకరణపై దృష్టిపెడుతుంది.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వైవిధ్యమైన, ఆధునిక పరిశ్రమలు, కొత్త ఆర్థిక వ్యవస్థలను సృష్టించబోతున్నాయని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి భారత రక్షణ రంగంలో స్వదేశీ తత్వాన్ని బలపరుస్తూ, ఉత్తర ప్రదేశ్‌ను డిఫెన్స్ హబ్‌గా మార్చనుందని ప్రధాని చెప్పారు. దేశ ఆర్థిక, రక్షణ లక్ష్యాలకు ఇది మరో మైలురాయిగా మోదీ అభివర్ణించారు.

## అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... 20వ తేదీన బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జేబీఎస్‌ఎంలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం సిరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్లామని వారిని తీసుకెళ్లారు. అక్కడ వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలి పెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ ఇచ్చిన సోమేష్ కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాలోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడాడు. ప్రేమిస్తున్నట్లు చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురు బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లైన యువతులపై అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సెలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జేబీఎస్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్‌లో పనిచేసే ఎం అర్వింద్(22), పెట్రోల్ బంకులో పనిచేసే సిరాజ్(21) గా పోలీసులు గుర్తించారు.

## ఫైటర్ జెట్ 'సిమ్యులేటర్ల'
# తయారీలో ఆవిష్కరణల నగరం

మొదటిపేజీ తరువాయి

డ్రోన్లు, క్షిపణులు, విమానాల విడిభాగాలు, రక్షణరంగ ఉత్పత్తులతో దేశం దృష్టిని ఆకర్షిస్తున్న హైదరాబాద్ మరో భారీ ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో టీ-వర్క్స్ వేదికగా యుద్ధ విమానాల ఫ్లైట్ సిమ్యులేటర్ రూపుదిద్దుకుంటోంది. ఎయిర్ ఫోర్స్, నేవీ యుద్ధ విమానాల పైలట్ల శిక్షణ కోసం అవసరమయ్యే లెవెల్-డి ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్లను ఇప్పటి దాకా భారీ వ్యయంతో అమెరికా, యూరప్ లనుంచి దిగుమతి చేసుకుంటుండగా ఇకపై ఆ అవసరం ఉండదు. పైగా మనమే అగ్రదేశాలకు ఎగుమతి చేయగలిగే సాంకేతిక వృద్ధి చెందుతుంది. ఎయిర్ ఫోర్సులో పైలట్లుగా ఎంపికైన అభ్యర్థులకు మొదట ఫ్లైట్ సిమ్యులేటర్లలో ట్రెయినింగ్ ఇస్తారు. విమానం ఎగిరే కృత్రిమ వాతావరణాన్ని సృష్టించే సిమ్యులేటర్లు నిజంగా ఎయిర్ క్రాఫ్ట్ ను గాలిలో నడిపిన అనుభూతిని, అనుభవాన్ని ఇస్తాయి. కాక్ పిట్ లో కూర్చుని బయటి నుంచి శిక్షకులు ఇచ్చే సూచనల ప్రకారం ఎలక్ట్రానిక్ వ్యవస్థను నియంత్రించాల్సి ఉంటుంది. విమానం టేకాఫ్, ల్యాండింగ్, తల కిందులుగా ఎగరడం లాంటి అన్ని రకాల విన్యాసాల శిక్షణ సిమ్యులేటర్ ద్వారా లభిస్తుంది. యుద్ధ విమానాల్లో ఉండే, ఎలక్ట్రానిక్, ఆటోమేటిక్ నియంత్రణ వ్యవస్థలన్నీ ఇందులో ఉంటాయి. ఎదురుగా అర్ధ చంద్రాకారంలో ఉండే స్క్రీన్ పైన ఫైటర్ జెట్ కదులుతున్న దృశ్యాలు ఆవిష్కృతమవుతుంటాయి. యాక్సియల్ ఏరో ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఈ సిమ్యులేటర్ల తయారీకి అన్ని అనుమతులు సాధించి వాణిజ్య ఉత్పత్తి మొదలు పెట్టింది. వచ్చే మూడేళ్లలో ఐదు సిమ్యులేటర్లను సరఫరా చేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ నెలకొల్పిన ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్స్ లెన్స్ (Innovations for Defence Excellence-iDEX) తో భారీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రస్తుతం మన ఎయిర్ ఫోర్స్ దిగుమతి చేసుకుంటున్న ఒక్కో ఫైటర్ జెట్ సిమ్యులేటర్ వ్యయం రూ.50 కోట్ల దాకా ఉండగా, యాక్సియల్ ఏరో రూ.25-30 కోట్లకే అందజేస్తుంది. టీ-వర్క్స్ లో పరిశోధనలు సాగిస్తున్న ఈ సంస్థ ఎయిర్ ఫోర్స్, నేవీ అవసరాలకు తగిన విధంగా ఫ్లైట్ సిమ్యులేటర్లను తయారు చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంది. ఇటీవల టీ-వర్క్స్ ను సందర్శించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దాదాపు రెండు గంటల సేపు పరిశోధనల పురోగతిని పరిశీలించి, ఇంజనీర్లనతో సమీక్ష నిర్వహించారు. తక్కువ సమయంలో క్లిష్టమైన పరిశోధనలను పూర్తి చేసి ఆర్డర్లు సాధించినందుకు ప్రత్యకంగా ప్రశంసించారు. సాధ్యమైనంత త్వరలో అత్యాధునిక సిమ్యులేటర్లను రూపొందించి విశ్వనగరం హైదరాబాద్ కీర్తిని జెట్ వేగంతో గగన తలానికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సిమ్యులేటర్ల మరో ప్రత్యేకత ఏమిటంటే దిగుమతి చేసుకునే వాటికంటే అత్యున్నత ప్రమాణాలు కలిగి ఉంటాయ. దిగుమతి చేసుకునేవి దిగువన పీఠం నుంచి అన్ని వైపులా 30 డిగ్రీల మేర మాత్రమే వంగడం లేవడం చేయగలుగుతాయి. యాక్సియల్ ఏరో రూపొందిస్తున్న సిమ్యులేటర్లు 360 డిగ్రీల మేర తిరుగగలిగే స్టివార్టు ప్లాట్ ఫామ్ ను కలిగి ఉంటాయి. దీని వల్ల యుద్ధ క్షేత్రంలో శత్రువుకు దొరకకుండా తప్పించుకునేందుకు ఫైటర్ జెట్లను నడిపించే పైలట్లు అనుసరించే విన్యాసాలన్నీ ఇందులో సాధ్యమవుతాయి. సిమ్యులేటర్ల వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైతే విడిభాగాలు అందించే అనుబంధ పరిశ్రమలు పుట్టుకొస్తాయి. ఎంఎస్ ఎంఇ రంగం కూడా ప్రయోజనం పొందుతుంది. భవిష్యత్తులో హైదరాబాద్ ఫ్లైట్ సిమ్యులేటర్ల ఉత్పత్తి కేంద్రంగా నిలుస్తుంది. విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి.




# పేదోడి నుంచి పైసా వసూల్ చేసినా సహించం

మొదటిపేజీ తరువాయి

పంచాయితీ కార్యదర్శిపై ఫిర్యాదు సంగారెడ్డి జిల్లా నిజాంపేట, ఏదులతండాకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు అంగోత్ తులసీభాయి నేరుగా హౌసింగ్ కార్పొరేషన్‌లోని కాల్ సెంటర్ కు ఫోన్ చేసి తన ఇల్లు నిర్మాణం పునాదుల వరకు పూర్తయిందని అయితే అంతవరకు ఫోటో తీసి పంపడానికి గాను పంచాయితీ కార్యదర్శి పి. మహబూబ్ అలీ 10 వేల రూపాయిలు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటికే తాము 5వేల రూపాయిలు ఇచ్చామని అయినప్పటికీ ఇంటి పునాదుల ఫోటోను అప్‌లోడ్ చేయలేదని ఫిర్యాదు చేశారు. విచారణలో ఫోన్ పే ద్వారా అతనికి డబ్బులు చెల్లించినట్లు అధికారుల విచారణలో తేలింది.

మరో కార్యదర్శిపై కూడా...

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం మాజిద్‌పూర్ కు చెందిన కల్లె సత్యాలు అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారు నేరుగా కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి తమ పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర పలు రకాలుగా సమస్యలు సృష్టించి వేధిస్తున్నారని, 20 వేల రూపాయిలు లంచంగా ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఇల్లు బేస్‌మెంట్ వరకు పూర్తయిందని, ఇప్పుడు గ్రామ పైప్‌లైన్‌కు అడ్డంగా ఉందని చెప్పి ఇంటి ఫోటో కూడా తీయకుండా వేధిస్తున్నారని ఆమె కాల్‌సెంటర్‌కు తెలిపారు. 2నెలలుగా నరకం అనుభవిస్తున్నామని, తమ కుటుంబం ఆత్మహత్య చేసుకుంటామని చెబితే అలాగే చేస్కోండి అంటూ సమాధానమిస్తున్నారని ఆమె తెలిపారు. దీనిపై అధికారులు లోతైన విచారణ జరుగుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు ఫిర్యాదు- కేసు నమోదు

నాగర్ కర్నూలు జిల్లా తాండూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన ఏదుల భీమమ్మ అనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు చేపట్టిన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతూ, ఆమెను బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు అందిన ఫిర్యాదుపై స్థానిక పోలీసుల కేసు నమోదు చేశారు. ఆమె ఫిర్యాదులోని వివరాల ప్రకారం భీమమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరుకాగా ఆమె బావ ఏదుల నారాయణ తన భార్య పిల్లలతో కలిసి ఇంటి నిర్మాణాన్ని అడ్డుపడ్డారు. నారాయణకు అండగా నిలిచిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చిక్కొండ్ర మల్లేష్ జోక్యం చేసుకొని 25వేల రూపాయిలను డిమాండ్ చేశాడు. దీంతో భయపడిన భీమమ్మ 10 వేల రూపాయిలను మల్లేష్‌కు ఇచ్చారు. అయినప్పటికీ ఏదుల నారాయణకు మల్లేష్ మద్దతుగా నిలిచి తనను మోసం చేశారని, తన ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతున్నందున వీరందరిపై తగు చర్యలు తీసుకోవాలని భీమమ్మ తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మల్లేష్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. పేదోడి నుంచి పైసా వసూలు చేసిన క్షమించేది లేదు : మంత్రి పొంగులేటి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, చెల్లింపుల విషయంలో అవినీతికి పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని పేదవాడి నుంచి పైసా వసూలు చేసిన సహించబోమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల నుంచి లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లాలోని పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మాజిద్‌పూర్ గ్రామ కార్యదర్శిపై లోతైన విచారణకు ఆదేశించామన్నారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా తాండూరు మండలంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశామని తెలిపారు.. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్దిదారుల నుంచి లంచం అడిగే ఇందిరమ్మ కమిటీ సభ్యులను తక్షణం కమిటీ నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పేదలను ఇబ్బందిపెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు తీసుకుంటామని కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును తక్షణం ఆయా జిల్లా కలెక్టర్, ఎస్పీకి పంపడంతోపాటు సచివాలయంలోని తన కార్యాలయానికి కూడా పంపించాలని అధికారులకు సూచించామని వివరించారు. ఇటువంటి ఫిర్యాదులపై తమ కార్యాలయం కూడా మానిటరింగ్ చేస్తుందని తెలిపారు. లంచమడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 18005995991కు కాల్ చేసి వివరాలను తెలియజేస్తే 24 గంటల్లో యాక్షన్ తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి పట్టించుకోలేదు, కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పేదల నుంచి డబ్బులు డిమాండ్ చేయడం బాధాకరం, బాధితులు నిర్భయంగా ఇందిరమ్మ కాల్ సెంటర్‌కు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేస్తే దోషులను వదిలిపెట్టబోమని అన్నారు.

## హాస్టల్ బిల్డింగ్ పైనుచిం దూకి
# విద్యార్థిని ఆత్మహత్య

బుధవారం రాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడిరది. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న విద్యార్థులు అర్ధరాత్రి వేళ క్యాంపస్‌లో నిరసన చేపట్టారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతో పాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ కుమారి రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీ వాహనంలో ఆమెను హాస్పిటల్‌కు తరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు. ఆ తర్వాత స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఇది చూసి మృతురాలి స్నేహితురాలు శిఖా కుమారి మానసికంగా కుంగిపోయింది. దీంతో చికిత్స కోసం పాట్నా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు ఆమెను తరలించారు. మరోవైపు అర్ధరాత్రి వేళ స్టూడెంట్స్ నిరసన ఉద్రిక్తతకు దారి తీసింది. డీఎస్పీ వాహనంతోపాటు ఒక స్కూటర్‌కు నిప్పు పెట్టారు. ప్రిన్సిపాల్‌ను వెంటనే అక్కడకు రప్పించాలని డిమాండ్ చేశారు. స్టూడెంట్స్ అశాంతి పెరగడంతో ఏఎస్పీ, ముగ్గురు డీఎస్పీలతోపాటు 20 పోలీస్ స్టేషన్ల నుంచి పోలీస్ దళాలను ఆ కాలేజీ క్యాంపస్‌లో మోహరించారు. చివరకు గురువారం తెల్లవారుజామున పరిస్థితి అదుపులోకి వచ్చింది. కాగా, విద్యార్థిని సోనమ్ కుమారి మరణంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత ఆమె తల్లిదండ్రులతో పాటు విద్యార్థుల స్టేట్‌మెంట్లు రికార్డ్ చేస్తామని చెప్పారు. ఆ తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు.



## సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఈడీ విచారణ

### విచారణకు హాజరైన నటుడు జగపతిబాబు

హైదరాబాద్, నినాదం: నటుడు జగపతిబాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. జగపతి బాబుని నాలుగు గంటలపాటు- ఈడీ అధికారులు విచారించినట్లు- సమాచారం. సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఆయన్ను ఈడీ విచారణకు పిలిచింది. సాహితీ తరఫున పలు ప్రకటనలో నటించిన జగపతిబాబుకు, సాహితీ కంపెనీకి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణల మధ్య ఈడీ విచారించింది. సాహితీ లక్ష్మినారాయణ కంపెనీ అకౌంట్‌లో నుంచి జగపతిబాబుకు నగదు బదిలీ అయినట్లు- గుర్తించినట్లు- అధికారులు తెలిపారు. పెద్ద మొత్తంలో డబ్బులు బదిలీ అయినందున ఆయన్ని పిలిచి విచారించినట్లు- వెల్లడిరచారు. జగపతిబాబుకు సాహితి నుంచి వచ్చిన డబ్బులకు సంబంధించి సమాచారం తెలుసు కున్నామని అధికారులు స్పష్టం చేశారు. సాహితీ ఇన్ఫా, ప్రీ లాంచింగ్ పేరుతో అపార్ట్‌మెంట్లు-, విల్లాల నిర్మాణం పేరిట కొనుగోలుదారుల నుంచి రూ.248.27కోట్ల మేర వసూలు చేసి, నిర్మాణాలు చేపట్టకుండా మోసానికి పాల్పడిరదని ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు సాహితీపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు చేసింది. సాహితీ నిర్వాహకులు రూ.126కోట్లు- కొనుగోలు దారుల నుంచి వసూలు చేసినట్టు- ఈడీ అధికారులు గుర్తించారు. ఆ డబ్బులతో పలు ఆస్తులను కొనుగోలు చేసినట్లు- చెప్పారు. ఈ మేరకు అధికారులు ఆస్తులను గుర్తించి జప్తు చేశారు. సాహితీ కేసులో మరింత లోతైన విచారణలో భారీఎత్తున స్కామ్ జరిగినట్లు- అధికారులు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే సాహితీ ఇన్ఫాక్రు ప్రకటనలు చేసిన నటినటు-లను ఈడీ విచారిస్తోంది.

## అల్పపీడన ప్రభావంతో వర్షాలు

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి అనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడిరచింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

### అప్రమత్తంగా ఉండాలని సిఎం ఆదేశం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు- ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.

# విద్య, ఆరోగ్య రంగాలు ప్రభుత్వానికి రెండు కళ్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కావాలని రాష్ట్రం తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల కొరకు ఆదివాసి, గిరిజన బిడ్డల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని దానిలో భాగంగా 20 కోట్ల విలువైన రెండు హాస్టల్ భవనాలను చెరొక పదికోట్లతో నిర్మించడానికి ఆర్థిక సహాయం చేసిందని దీనితో విశ్వవిద్యాలయాలలో ఆదివాసీ, గిరిజన బిడ్డలకు హాస్టల్ సౌకర్యాలు సమకూరుతాయని ఉన్నత విద్యను నేర్చుకోవడం కొరకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన నాయకత్వంలో ఎన్నో మంచి మార్పులు వచ్చాయని దాన్లో భాగంగా హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్ లో ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం, ఫార్మసీ కోర్సులు తీసుకురావడం చాలా అభినందదాయకమని ఈ జిల్లాకు విద్య, వైద్య సౌకర్యాలకై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి కరమైన పనులు జరిగాయని ప్రజల ఆకాంక్ష కోసము విద్య సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగిపోవటానికి రాష్ట్ర ఖజానాలొ సరిపోయే డబ్బులు లేనప్పటికీ మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.అంతేకాకుండా విశ్వవిద్యాలయము కూడా యుజిసి గ్రేడింగ్, నాక్, ఏ ఐ సి టి ఈ మార్గదర్శకాలను అనుసరించి నాణ్యమైన విద్యను అందించడానికి అధ్యాపకులు కష్టపడాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడాలని కోరుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారము విద్యను ముందుకు తీసుకెళ్లాలని గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లల్ని విశ్వవిద్యాలయాలకు పంపుతున్నారని వారి ఆశలను సజీవంగా నిలిపి దేశ విదేశాలలో శాతవాహన పేరు విద్యా ప్రమాణాలు విషయంలో ప్రథమంగా నిలిచేందుకు ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నామన్నారు.భవిష్యత్తు తెలంగాణను అభివృద్ధి దిశలో తీసుకెళ్లి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సౌకర్యాల పట్ల మౌలిక నిర్మాణాల పట్ల చాలా చొరవ చూపిస్తుందని ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పాలకవర్గ సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో ముందు నిలిపి లక్ష్యసాధన కొరకు కృషి చేస్తామన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వము ఎన్నో ఉపాధి అవకాశాలను ప్రజల కొరకు ఏర్పాటు చేస్తుందని, నాణ్యమైన ఉన్నత విద్యతోనే విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించుకుంటారని విశ్వవిద్యాలయాలలో మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉంటేనే నాణ్యమైన విద్య కూడా విద్యార్థులకు అందుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా పేదవారికి మంచి విద్య అందించేందుకు నడుము కట్టిందని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు, ఆర్ టి ఐ అధికారి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు విసి డాక్టర్ బి హరి కాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, విశ్వవిద్యాలయ చీఫ్ వార్డెన్ డాక్టర్ మనోహర్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

**న్యూఢిల్లీ, నినాదం:**



దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ వీనస్ ఎంక్లేవ్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పవన్ గుప్తా ,ఆనంద్ ,జగదీష్ గుప్తా, మురళీకృష్ణ ,రమాదేవి, జోగారావు, నవీన్, శ్రీకాంత్, రాజు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శివానంద గౌరీ పాశుపతి చండీ హోమంలో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం):**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వెలసిన దుర్గామాత అమ్మవారి పురాతన ఆలయంలో విజయదశమి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజు శ్రీ శివానంద గౌరీ దేవి అమ్మవారు రూపంలో భక్తులకు దర్శనమిస్తూ అనుగ్రహిస్తున్నారు. శివానంద గౌరీ అంటే ఇటు శివ స్వరూపంలో ఐశ్వర్యాన్ని ఇస్తూ గౌరీ స్వరూపంలో ముత్తయిదువులందరికీ కూడా సౌభాగ్యాన్ని ఇచ్చేటువంటి అమ్మవారు. ఈ అమ్మవారు శివ నృత్య రూపంలో శివానంద గౌరిగా మనకు దర్శనమిస్తున్నది. ఈరోజు అమ్మవారిని దర్శించినట్లయితే సౌభాగ్యము ఐశ్వర్యము కలుగుతుంది. ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహా రెడ్డి, ఆయన ధర్మపత్ని పద్మ ప్రజలందరికి సౌభాగ్యం ఐశ్వర్యం కలగాలని కోరుకుంటూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు గౌరీ పాశపతి చండీ హోమంలో పాల్గొని అమ్మవారిని ఆరాధించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్,విష్ణువర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యాదిలాల్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్‌ను తరిమికొట్టండి

**డ్రగ్స్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం**
**అమీన్పూర్ సీఐ నరేష్**
**యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు**
**సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య**
**విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదగాలి**
**ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్**



**పటాన్ చెరు. సెప్టెంబర్. 25( నినాదం) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరియు మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ పటేల్ గూడ లోని ఇష్ట కాలేజీ లో గురువారం నాడు సదస్సు జరిగింది. ఈ సదసు కు ముఖ్యఅతిథిగా అమీన్ పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు, డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు నాశనమైతాయని ఆయన అన్నారు, డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఏమాత్రం ఉన్న పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. డ్రగ్స్ పట్ల ప్రభుత్వం కఠినంగా ఉందని, కఠినంగా శిక్షిస్తామని ఆయన అన్నారు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ మరియు సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో డ్రగ్స్ ఒకటిని అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే మన జీవితాలతో పాటు కుటుంబంలో సభ్యులందరి జీవితాలు నాశనమవుతాయని అన్నారు, డ్రస్సుకు అలవాటు పడిన వాళ్ళ జీవితాలు మధ్యలోనే ఆగిపోతాయని వారు హెచ్చరించారు. డ్రగ్స్ నుంచి యువత విముక్తి పొందాలని, డ్రగ్సురహిత సమాజ నిర్మాణం కోసం అందరు పాటు పాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత దేశ అభివృద్ధికి సాధ్యం కావట్లేదని, దేశం ముందుకు పోదని వారు అన్నారు, డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యాలు క్షీణిస్తాయని, లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయ న అన్నారు. కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని హెచ్చరించారు, ఆశయాలను సాధించ లేరని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, డ్రగ్స్ అరికట్టడంలో విద్యార్థు లు, యువత, సంస్థలు, సంఘాలు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, ఎం.వి.కె కన్వీనర్ అర్జున్, న్యాయవాది విజయ్, కాలేజి డీన్ ప్రవీణ్, ప్రిన్సిపల్ వాణి,సంసెన్, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలి



**వికారాబాద్, సెప్టెంబర్ 25 (నినాదం):** తెలంగాణ తల్లీ అధికారం చేపట్టాలని వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మైటీ ఫంక్షన్ హాల్ లో కోట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదికని సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యంగా ఉంచే ఒక ప్రక్రియ. పూలు, ఆకులతో అలంకరించి, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, పాటలు పడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనేది మనమంతా ప్రకృతిలో ఒక భాగమేనని చెప్పారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో భాగమని అన్నారు. మహిళ తన జీవితంలో ఆనందం, వేదన, ఆకాంక్ష, ప్రార్థన అన్నింటినీ కలిపి ఆ భావాన్ని బతుకమ్మ పాటలో తెలుపుతుందని అన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**3 కోట్ల 30 లక్షల నిధులతో అభివృద్ధి**
**పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు కాలే యాదయ్య**

**చేవెళ్ళ సెప్టెంబర్ 25(నినాదం) :** రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలంలోని 3 కోట్ల 30 లక్షల నిధులతో గ్రామాల అభివృద్దె లక్ష్యంగా శంకుస్థాపనలు చేశారు. దేవరంపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్గ్రామంలో 10 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ఇంద్రారెడ్డి నగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో సీసీ రోడ్ల కిష్టపురం గ్రామంలో 10 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ ఆలూరు గ్రామంలో 50 లక్షల నిధులతో సీసీ రోడ్లు 10 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, తలారం గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ తంగడపల్లి గ్రామంలో 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్మ మడికట్టు గ్రామంలో 10 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స కౌకుంట్ల గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్అంతారం గ్రామంలో 40 లక్షల నిధులతో సీసీ రోడ్లు10 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ న్యాలట గ్రామంలో 20 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ కమ్మెట గ్రామంలో 60 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ గొల్లగూడ గ్రామంలో 30 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్ పనులకు శంకుస్థాపనలు చేశారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపడుతుందని అన్నారు. గ్రామంలోని మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించే లక్ష్యం అని, ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాల కృషి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, సెప్టెంబర్ 25 (నినాదం) :** మల్కాజ్గిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి వినాయక్ నగర్ డివిజన్లోని మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలత, పరశురాం రెడ్డి గారి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధి కై చేపట్టిన అనేక ప్రాధాన్యమైన అభివృద్ధి పనుల గురించి ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా మల్కాజ్గిరి చక్రబంధం నుంచి విముక్తి లక్ష్యంగా పెద్ద మొత్తంలో నిధులు రాబట్టి, అనేక ప్రాజెక్టులకు అనుమతులు పొందిన విషయాలను విలేకర్ల సమావేశంలో వివరించారు. వాజ్పాయ్ నగర్ ఆర్ యు బి (అండర్‌పాస్): రూ.74.47 కోట్లు.ఇందులో జలమండలికి రూ.10 కోట్లు.భూముల యాక్విజిషన్‌కు రూ.8 కోట్లు.విద్యుత్ శాఖకు రూ.3 కోట్లు.సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ: రూ.85 లక్షలు నిర్మాణ లక్షణాలు: వెడల్పు 9 మీటర్లు, ఎత్తు 5 మీటర్లు, పొడవు 103 మీటర్లు. ఆర్.కే.పురం ఫ్లైఓవర్: రూ.210 కోట్లు, ఆర్.యు.బి: రూ.35 కోట్లు.ఏఓసి రోడ్లు అభివృద్ధి: రూ.464 కోట్లు భూమి మార్పిడి (ల్యాండ్ స్వాప్): రూ.442 కోట్లు తుర్కపల్లి రూ.5 కోట్లు.. జనప్రియ రూ.6.6 కోట్లు.గౌతమ్ నగర్ ఆర్ యు బి రూ.28 కోట్లు. గౌతమ్ నగర్ 5 ఎం ఎల్ డి రిజర్వాయర్: రూ.14.95 కోట్లు. సఫిల్గూడ యూపీహెచ్సీ:500 గజాల ప్రభుత్వ స్థలం రూ.1.43 కోట్లు మంజూరు. జిల్లా కోర్టు భవనం నిర్మాణం: రూ.42 కోట్లు.

అల్వాల్ ఫైర్ స్టేషన్ మంజూరు.11 గుంటల ప్రభుత్వ భూమి కేటాయింపు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో ఆమోదం కోసం కృషి.

డిగ్రీ కాలేజ్ మౌలిక వసతులకు రూ.2 కోట్లు మంజూరు జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి సహకారంతో. విద్యుత్ శాఖ అభివృద్ధి పనులు రూ.42 కోట్లు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు, సింగిల్ ఫేస్ టు త్రీ ఫేస్ మార్పిడి. జిహెచ్ఎంసి ద్వారా సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు నిర్మాణం.

ఈ అన్ని అభివృద్ధి కార్యక్రమాల సాధనలో మద్దతుగా ఉన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి గారికి, జిహెచ్ఎంసిరైల్వే శాఖ, విద్యుత్ శాఖ, పలు శాఖల అధికారులకు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, నాయకులు, సిబ్బందికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఏకే మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జెఏసి వెంకన్న, జీకే హనుమంతురావు, రాము యాదవ్, చిన్న యాదవ్, ఉస్మాన్, శివ గౌడ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, మహిళలు హాజరయ్యారు.

## మొక్కలు నాటిన రాగిరి మోహన్ రెడ్డి



**నాచారం, సెప్టెంబర్ 25 ( నినాదం ) :**నాచారం డివిజన్ లో పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నేతాజీ శక్తి కేంద్రం ఇంచార్జి రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మా కె నామ్ పే ఏక్ పేడ్ లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, మల్క ప్రకాష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, ఉప్పల్ మహిళ కన్వీనర్ అనితా రెడ్డి, వరలక్ష్మి, దయానంద్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, ఆనంద్ గుప్తా,యువ నాయకులు బాలు, శ్రీనివాస్ యాదవ్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృత కార్మికుడి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం

**ఎమ్మెల్యే జీఎంఆర్ కృషి**

**జిన్నారం/ గుమ్మడిదల,సెప్టెంబర్ 25:** పటాన్‌చెరు శాసన సభ్యులు “గూడెం మహిపాల్ రెడ్డి” (జిఎంఆర్) కార్మికుల సంక్షేమానికి అండగా నిలుస్తూ మరోసారి మానవత్వం చాటారు. గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన దినసరి కూలీ అభిషేక్ (21) రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు, ఉత్తరాది రాష్ట్రాల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలసి సహాయం కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనల మేరకు పరిశ్రమ యాజమాన్యం మృతుని కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం, అంత్యక్రియల కోసం మరో లక్ష రూపాయలు అందించేందుకు అంగీకరించింది. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉత్తరాది సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మృతుని కుటుంబానికి నష్టపరిహార చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, “నియోజకవర్గ పరిశ్రమలలో పనిచేస్తున్న లక్షలాది అసంఘటిత కార్మికుల సంక్షేమానికి యాజమాన్యాలు కట్టుబడి ఉండాలి” అని సూచించారు.



## లాల్ దర్వాజా గౌలిపురలో ఘనంగా అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** హైదరాబాద్, లాల్ దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా గౌలిపుర వారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం బతుకమ్మ భావి వద్ద నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. నవరాత్రుల నాలుగవ రోజు సందర్భంగా ఈరోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అమ్మవారికి 56 రకాల మిఠాయిలతో చప్పన్ భోగ్ సమర్పించి మహానైవేద్యం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని, దైవదర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలు, సాంప్రదాయ శ్లోకాలు ఘోషలతో వాతావరణం మంగళమయంగా మారింది. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహిస్తామని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కానికి కృషి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ**
**బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు శంబీపూర్ కృష్ణ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.



## మొగుళ్ళకుంట నుండి పాక్ సాగర్‌కు నాలాను ఏర్పాటు చేయండి

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కూనా శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం) :**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి గారిని కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారులి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ లో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు మీదుగా పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వలన వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రయిబ్బందులు పడుతున్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేస్తూ అపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్, పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్కరించాలని కోరారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అడిగిన వెంటనే జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి నాలా నిర్మాణ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేసినట్లు కూన శ్రీశైలం గౌడ్ కార్యాలయం ద్వారా జారీ చేసిన ప్రకటనలో వివరించారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

## తుక్కుగూడలో ‘గుడికో జమ్మిచెట్టు’ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం సెప్టెంబర్ 25 (నినాదం):** మహేశ్వరం నియోజక ఁవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల, జనాయగూడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో దసరా పండుగ సందర్భంగా “గుడికో జమ్మిచెట్టు” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు, గౌరవ మాజీ మంత్రివర్యులు పి. సబితా ఇంద్రారెడ్డి గారు ఆలయ ప్రాంగణంలో జమ్మి చెట్టు మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ “మాజీ ఎంపీ సంతోష్ ప్రారంభించిన ‘గుడికో జమ్మిచెట్టు’ ఒక శ్రేయోభిలాషి సంప్రదా యం. దసరా రోజున జమ్మి ఆకులు పంచుకోవడం ద్వారా పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం మన ఆచారం. ఈ సంప్రదాయాన్ని మనం కాపాడుతూ, భవిష్యత్ తరాలకు అందించాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్ర ఁమం జరుగుతోంది” అని పేర్కొన్నారు. అలాగే ఈ మంచి ఆచారాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**భూసేకరణ పరిహారం పంపిణి అంశాలపై అధికారులతో సమీక్ష చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్25,(నినాదం):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మను చౌదరి సూచించారు. గురువారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణ పై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కోర్టు కేసులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకొని, తీసుకోవలసిన చర్యల పై అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఎస్డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతి, ఎన్ హెచ్ ఎ పిడి శ్రీనివాసరావు, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో కోర్టు ఏర్పాటు చేయండి

**మేడ్చల్ కోర్టు దూరం తగ్గించాలని విజ్ఞప్తి**
**జవహర్ నగర్ కోర్టు సాధన సమితి**



**జవహర్ నగర్ సెప్టెంబర్ 25 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల మండలాల విస్తరణ జరిగినట్లే, న్యాయ వ్యవస్థలోనూ న్యాయ స్థానాల విస్తరణ జరగాల్సిన అవసరం ఉందని జవహర్ నగర్ న్యాయవాది కుర్ర పుణ్యరాజు పేర్కొన్నారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారిస్తూ, మేడ్చల్‌లో ఉన్న కోర్టుకు బదులుగా జవహర్ నగర్‌లోనే ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సమస్యల తీవ్రత ప్రస్తుతం, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులన్నీ మేడ్చల్ కోర్టుకు వెళ్లాల్సి వస్తోందని జవహర్ నగర్ నుండి మేడ్చల్ కోర్టుకు దాదాపు 35 నుండి 40 కిలోమీటర్ల దూరం ఉందనీ ప్రతి సంవత్సరం సుమారు 1500 నుండి 2000 కేసులు నమోదవుతున్న ఈ ప్రాంతంలో, ప్రతి కేసులో ఉండే సాక్షులు, ఫిర్యాదుదారులు పోలీసులు ఈ సుదీర్ఘ ప్రయాణం చేయవలసి వస్తోంది. “ఒక్క కేసు కోసం కోర్టుకు వెళ్తే, ఆ రోజు మొత్తం అక్కడే గడిచిపోతుంది. సాక్షులు వేచి ఉండలేక వెనుదిరిగి వెళ్ళే సందర్భాలు చాలా ఉన్నాయి. ఇది కేసుల పరిష్కారానికి జాప్యం కలిగిస్తోంది” అని కుర్ర పుణ్యరాజు వరించారు.?అంతేకాకుండా, మేడ్చల్ కోర్టుకు వెళ్ళడానికి సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడం ప్రజలకు పెద్ద సమస్యగా మారింది. రెండు లేదా మూడు బస్సులు మారి వెళ్ళడం వల్ల కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత అనుభవం భవిష్యత్ ఆశలు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఏర్పడక ముందు ఈ ప్రాంతంలోని కొన్ని భాగాలు మల్కాజ్గిరి కోర్టు పరిధిలో ఉండేవి, అది కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండేది. ఈ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మళ్ళీ అలాంటి ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇటీవల ప్రారంభం కానున్న “ఉప్పల్ కోర్టు కాంప్లెక్స్” ను ఆయన ఉదాహరణగా చూపించారు. ఉప్పల్, మేడిపల్లి, ఘట్‌కేసర్, పోచారం, నాచారం, బోడుప్పల్ పోలీస్ స్టేషన్ల కేసుల కోసం ఈ ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేశారు. అదేవిధంగా జవహర్ నగర్ కు కూడా ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మల్కాజ్గిరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ పోలీసు శాఖ కూడా గతంలో ఈ సమస్యను హైకోర్టు దృష్టికి తీసుకెళ్ళాయని వారు సానుకూలంగా స్పందించినప్పటికీ ఇంకా ఈ సమస్య పరిష్కారం కాలేదని పుణ్యరాజు అన్నారు.

??ఈ సమస్యను ఒక ప్రజా సమస్యగా పరిగణించి, జవహర్ నగర్ లోని మేధావులు, కాలనీ అసోసియేషన్లు, రాజకీయ పార్టీలు నాయకులు అందరూ ఈ విషయంలో జిల్లా న్యాయమూర్తి హైకోర్టు రిజిస్ట్రార్లకు వినతి పత్రాలు అందజేయాలని ఆయన కోరారు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

**ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి**



**సిద్దిపేట(నంగునుర్) నినాదం:** శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు లో భాగంగా నంగునూరు మండలం లోని గట్లమల్యాల, సంతోష్ నగర్, కొండంరాజుపల్లి, ఖాతా,నాగరాజుపల్లి,మగ్దూంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ప్రముఖ వ్యాపారవేత్త వంగా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలల్లో భాగంగా మీ గ్రామానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు .దుర్గ దేవి ఆశీస్సులతో మీరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న ఆర్ సరిత



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) :**జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న ఆర్ సరిత ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. జాతీయ ఉపాధ్యాయ ఎక్సెలెన్స్ అవార్డు ను గురు వారం హైదరాబాదులోని భాస్కర ఆడిటోరియంలో ఆమెకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందించారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారికి ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసిన శారద ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని దీనితో నాపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. నాకు అన్ని విధాలుగా సహకరిస్తున్న సహచర ఉపాధ్యాయులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు



**వేములవాడ, సెప్టెంబర్ 25 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అధ్యక్షు డిగా, భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణ అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించి భారతదేశానికి బీజేపీ సేవలందించే దేందుకు పునాదులు వేసిన మహనీయుడు దీన్ దయాల్ అని అన్నారు. యువత వారి అడుగుజా డల్లో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెన్నింటి హనుమాండ్లు, రేగుల రాజ్ కుమార్, డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి, సగ్గు రాహుల్, కిరణ్, బిల్లా కృష్ణ, మంత్రి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు ద్రోహం చేస్తున్న నేతలకు స్థానిక ఎన్నికల ద్వారా బుద్ధి చెబుతాం

**జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్**



**వేములవాడ, సెప్టెంబర్ 25(నినాదం) :** రిజర్వేషన్ ల అడ్డుకై కేంద్ర రాష్ట్రాల్లో కోర్టుల ద్వారా కుట్రలు, కుతంత్రాలు చేస్తూ బిసిలకు ద్రోహం చేస్తున్న నేతలకు స్థానిక ఎన్నికల ద్వారా బుద్ధి చెబు తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిసి సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 9 శాతం లేని అగ్రకుల పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకై కేంద్రం ఆమోదంతోనే సుప్రీం కోర్టు విధించిన 56 శాతం పరిమితి ఎప్పుడో దాటిందని, 56.6 శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై ప్రభుత్వం జీవో తీసా_మంటే చట్ట విరుద్ధమని ముందే కోర్టును ఆశ్రయించడం సమంజసమా అని ప్రశ్నించారు. పూటకో మాట, రోజుకో ప్రకటనతో మభ్య పెట్టకుండా చట్టబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. రిజర్వేషన్లు అమలు కాక, ఎన్నికలు జరగక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూటకో నిర్ణయం, రోజుకో ప్రకటనతో మభ్యపెట్టకుండా, ఆలస్యమైనా తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలు నిర్వహించాలని, లేదా ప్రత్యేక జీవోతో నిర్వహించనున్న ఎన్నికలపై ఎవరూ కూడా కోర్టు మెట్లు ఎక్కకుండా, ఎన్నికలు చిక్కుల్లో పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టి ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ ఉమ్మడి జిల్లాను రాష్ట్ర ముఖ్యమంత్రి దత్తత తీసుకోవాలి

**రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిరుపేదలు కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంత్రు లు ఉన్నారు గాని నిరుపేదలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాను దత్తతు తీసుకొని ఉమ్మడి జిల్లాకు భారీ నిధులు కేటాయించాలని నిరుపేద ప్రజలను. కార్మికులను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని ఒక ప్రకటనలో కోరారు.గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురవడం వల్ల నిరు పేద ప్రజలకు. కార్మికులకు పనులు దొరకక ఇబ్బందులకు గురైయ్యారు. పస్తులు ఉంటు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను. కార్మికులను గుర్తించి వారికి సహాయ. సహకారాలు అందించి కార్మికులకు పని దొరకగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి ప్రజలకు. కార్మిక కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభు త్వానికి ఉందని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాను రాష్ట్ర ముఖ్య మంత్రి దత్తత తీసుకో వాలని ఈ ప్రకటన ద్వారా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ కోరారు.

## ప్రాంతీయ ఆసుపత్రిలో హెపటైటీస్‌బీ వాక్సినేషన్ ప్రారంభం



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, పి ఓ డి టి డాక్టర్ ఉమాశ్రీ, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు తో కలిసి హుజు రాబాద్ ప్రాంతీయ హాస్పిటల్ లో హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ను హెల్త్ కేర్ ప్రొవైడర్లకి ఇచ్చే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు వారి ఆదేశాలతో వాక్సినేషన్ కార్యక్రమాన్ని నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం కింద వైరల్ హెపటైటిస్ యొక్క ఉచిత నిర్ధారణ సేవలు కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి సమస్యలు తగ్గించడం కొరకు ఆరోగ్య సంరక్షణ అందించే వైద్య సిబ్బంది అందరికీ రోగనిరోధక శక్తి పెంపొందించే ఉద్దేశంతో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పి ఓ డి టి డాక్టర్ ఉమాశ్రీ తో కలిసి మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. హాజరు పట్టికను, అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. అక్కడకు వచ్చిన పేషంట్లతో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. వారితో మాట్లా డుతూ అధిక రక్తపోటు,షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వము ఉచితంగా సరఫరా చేస్తున్న మందులనే వాడుకుంటూ ప్రైవేటు మందుల కొరకు డబ్బులు వెచ్చించడం తగ్గించుకోవాల న్నారు. ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను తనిఖీ చేస్తూ వ్యాధిగ్రస్తుల వివరాల నమో దును పరిశీలించారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటర మణ తో పాటు పి ఓ డి టి డాక్టర్ ఉమాశ్రీ , జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ చందు, హెల్త్ ఎడ్యుకేట ర్ ప్రతాప్, మానకొండూరు వైద్యాధికారి డాక్టర్ సల్మాన్, ఇతర వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో అద్భుత దృశ్యం : శివలింగాన్ని హత్తుకున్న వానరం



**వేములవాడ, సెప్టెంబర్ 25(నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వరాలయంలో గురువారం ఓ అద్భుత దృశ్యం భక్తులను మంత్రముగ్ధుల్ని చేసింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వచ్చిన భక్తులకు ఓ వానరం శివలింగాన్ని హత్తుకొని ఉన్న దృశ్యం కనిపించింది. చాలా సేపటి వరకు వానరం శివలింగాన్ని హత్తుకుని ధ్యానంలో ఉండిపోవడంతో అది చూసిన భక్తులు సాక్షాతూ హనుమయ్యే శివయ్య దర్శనానికి వచ్చాడని భావించారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు తాత్కాలికంగా భీమేశ్వరాలయంలో దర్శనాలు ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయి. ఇదే సమయంలో వానరం శివలింగాన్ని హత్తుకున్న దృశ్యం దైవ సంఘటనగా భక్తులు పేర్కొంటున్నారు.

# ప్రత్యేక నిపుణులచే వైద్య పరీక్షలు

**వైద్య శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**వేములవాడ, సెప్టెంబర్ 25 (నినాదం) :** స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద ప్రత్యేక వైద్య నిపుణులచే ప్రతిరోజు ఆసుపత్రుల్లో మహిళలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలోని చందుర్తి మండలం మూడపల్లి దవాఖానాలో చేపట్టిన వైద్య పరీక్షలను కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ రకాల వైద్య పరీక్షల పై ఆరా తీశారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సందర్శించారు. విద్యాలయంలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టగా, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కంభంపాటి శ్రీనివాస్ చూపు సజీవం

**నేత్రదానం తో ఇద్దరు అందులకు చూపు..**

**.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అభినందించిన సదాశాయ ఫౌండేషన్**





**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం):**తాను మరణించిన తన కండ్లు మరొకరికి చూపు ను ప్రసాదించాలి అనే సంకల్పంతో తన మరణా నంతరం తన కండ్లను దానం చేయాలని తన కుటుంబ సభ్యులకు తెలపగా ఆయన మరణానంతరం తన కళ్ళను దానం చేయా లని నిర్ణయించుకున్నారు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు. బుధవారం పట్టణానికి చెందిన కంభంపాటి శ్రీనివాస్‌ట 52 గుండెపోటుతో మృతి చెందారు. శ్రీనివాస్ మృతి విషయాన్ని అతని సమీప బంధువు అయిత రాధాకృష్ణ గర్రెపల్లి వెంకటేశ్వర్లు సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులను మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించ డంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించినారు. సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వ ర్యంలో, వరంగల్ ఎల్వీ ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ పంపడంజరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భార్య కంభంపాటి భవాని. కుమారులు నీరజ్ యశ్వంత లకు సదాశాయ ఫౌండేషన్ సభ్యులు అభినందన పత్రం అందించారు. ఈ సందర్భంగా నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు డీలర్ గర్రెపల్లి వెంకటే శ్వర్లు,చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీ శ్వర్. చిటికెసి శివానందయ్య, వంగల రమేష్ అశోక్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ విప్‌కి వ్యతిరేకంగా కార్టూన్ పోస్ట్

**డీపీఆర్వో సస్పెండ్**



**వేములవాడ, సెప్టెంబర్ 25(నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వ్యతిరేకంగా కార్టూన్ పోస్ట్ షేర్ చేసిన రాజన్న సిరిసిల్ల డిపిఆర్ఓ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల అసోసియేషన్ వాట్స్ అప్ గ్రూప్ లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వ్యతిరేకంగా ఉన్నటువంటి ఓ కార్టూన్ పోస్ట్ షేర్ చేసినందుకు గాను డిపిఆర్ఓ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు

## నిధుల కేటాయింపులో ఎమ్మెల్యే కృషి అభినందనీయం

**జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్**

**కౌశిక్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) :** హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాటం చేసి జమ్మికుంట పట్టణ అభివృద్ధి కొరకు రూ.15 కోట్లు హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కొరకు రూ.15 కోట్లు తీసుకురావడం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కృషి అభినందనీయమని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు 15 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చిన ఎమ్మెల్యే చిత్రపటానికి సంపత్ ఆధ్వర్యంలో పాలాభిషేకం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గం అభివృద్ధి కొరకు వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని శాసనసభ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరుతూ వారిపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రస్తుత 30 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, నాయకులు మద్ది సంపత్, భోగం వెంకటేష్, రామడుగు రవీందర్ రావు, వార్డు అధ్యక్షులు పొన్నగంటి సందీప్, పనికారి రమేష్, డీలర్ మొగిలి, మంద రాజేష్, ఎండి సలీం, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో పోస్టల్ ఉద్యోగుల పాత్ర కీలకం

**పోస్టల్ ఉద్యోగులకు**

**78 రోజుల దసరా బోనస్ ప్రకటించాలి**

**ఏఐపిఈయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేందర్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) :** దేశ వ్యాపితంగా ఎంతో ఘనంగా జరుపుకునే విజయదశమి పర్వదినం సమీపిస్తున్న తరుణంలో దేశంలోని 1,64,999 గ్రామీణ పట్టణ తపాలా కార్యాలయాల్లో పనిచేస్తున్న దాదాపు 4,57,997 మంది తపాలా ఉద్యోగులు తపాలా శాఖ ప్రకటించే ఉత్పదిత ఆధారిత బోనస్ (పి ఎల్ బి ) దసరా పండగకు చెల్లించే బోనస్ కోసం ఎదురు చూస్తు న్నారని ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ గ్రూప్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఊకంటి మహేందర్ కోరారు. కేంద్రం ,రాష్ట్రం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ, క్షేత్ర స్థాయిలో విజయవంతంగా అమలు చేస్తూ, బ్యాంకింగ్ రంగంలో సైతం గ్రామీణ ప్రాంత ప్రజలకు నిర్వీరామ ఆర్థిక సేవలు అందిచడంలో పోస్టల్ ఉద్యోగులు ముందున్నారని ఆయన పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తపాలా శాఖ కీలక పాత్రవహిస్తున్నదని తెలుపుతూ, నిన్న రైల్వే ఉద్యోగులకు కేంద్రం ప్రకటించిన విధంగానే 78 రోజుల బోనస్ ను తపాలా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఉద్యోగులకు,పెన్షనర్ల కు ఇప్పటి వరకు కేంద్రం డి ఏ, డి ఆర్ ప్రకటించక పోవడం శోచనీయమని అసంతృప్తిని వ్యక్త పరుస్తూ ప్రభుత్వం వెంటనే డి ఏ, డి ఆర్ ప్రకటించి జూలై మాసం నుండి కేంద్ర ఉద్యోగులకు, పెన్షనర్ల కు బకాయిలను చెల్లించాలని కోరారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత పర్లపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు

**యూత్ కు స్ఫూర్తిగా నాగరాజు సేవలు..**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య..**



**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం) :** యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు బుధవారం జమ్మికుంటలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచెలం చెలుగా ఎదుగుతూ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ, విద్యార్థి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే యువ నాయకుడు పర్లపెల్లి నాగరాజు పర్లపల్లి నాగరాజు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నాగరాజును కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మీ అందరి ఆశీర్వాదంతో మీకు మరింత సేవ చేసే అదృష్టం కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ నాయకులు దొడ్డే నవీన్ పాతకాల ప్రకాష్ పాతకాల ప్రవీణ్ పాత మైస సురేష్ కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ ఇన్చార్జి నరేడ్ల వినోద్ రెడ్డి బండ నవీన్ టేకుల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం):** సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా ముక్తల్ లో అండర్ 17 విభాగంలో జరగనున్న 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకుస్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి డి. సాత్విక బాలికల విభాగంలో,10వ తరగతి విద్యార్థి యండి ఇస్మైల్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిగన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల ఎంపిక పోటీలలో సాత్విక, ఇస్మైల్ అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్,వినోద్ రావు, వి.యు.మం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత,సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్, వేణు, స్వామి అభినందించారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రణవ్

**జమ్మికుంట, హుజురాబాద్ అభివృద్ధికి 30 కోట్ల నిధుల కేటాయింపు**

**ప్రణవ్, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**





**జమ్మికుంట, సెప్టెంబర్ 25 (నినాదం):**హుజూరాబాద్ నియోజక వర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని,అందులో భాగంగా హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరొక 15 కోట్లు మొత్తం 30 కోట్ల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో,జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు పొన్నం,శ్రీధర్ బాబు,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ప్రణవ్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీలను తీర్చిదిద్దుతున్నామని ఇది కాంగ్రెస్ పార్టీ విధానమని,ఉప ఎన్నిక తర్వాత నిధులు మంజూరు కానీ హుజూరాబాద్ కు ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం హర్షణీయమని,3ఏళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని,అంతలా నిధులు తీసుకొచ్చే విషయం ఉంటే ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ ద్వారాఎన్నికల సమయంలో నియోజకవర్గానికి తీసుకొస్తా అన్న వెయ్యి కోట్లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయిని రవి నాయకులు శ్రీపతి నరేష్ గౌడ్ పాతకాల అనిల్ హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత సొల్లు బాబు ఎంపీ ఆఫ్ సర్ మిడిదొడ్డి రాజు తోపాటు పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాళ్ళు,బ్లాక్ కాంగ్రెస్,యూత్,యువజన కాంగ్రెస్,మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు,బీసీ,ఎస్సీ సెల్,సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అన్నా ప్రసాద వితరణ

**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం):**లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో బొక్కల మనీషా, సాయి కిరణ్ పటేల్, కుమారుడు జయ స్కంద పటేల్, అన్నప్రాసన సందర్భంగా, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మంది పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో బొక్కల జయరాం పటేల్,లయన్ చింతల కిషన్ పటేల్,లయన్ భట్టు రాజేందర్,రవికంటి కృష్ణ కిషోర్,లయన్ మేచినేని రామేశ్వరరావు,లయన్ రంగు రాజు,లయన్ భాస్కర్ రెడ్డి,లయన్ చీటీ ప్రతాప్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

**ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**వేములవాడ, సెప్టెంబర్ 25 (నినాదం) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంతో పాటు కట్టలింగంపేటలో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. చందుర్తి మండల కేంద్రంలో పోలిశెట్టి లక్ష్మీ, కట్టలింగంపేటలో పల్లికొండ మౌనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టగా కలెక్టర్ వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్లేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్ ను సంప్రదించాలని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

# భవన నిర్మాణ పనులు తక్షణమే మొదలు పెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మునుగోడు సెప్టెంబర్ 25 (నినాదం):** మునుగోడులో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను, తక్షణమే మొదలుపెట్టాలని. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ డబ్ల్యు ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తుల పరిష్కారం, తదితర వివరాలను తహసిల్దార్ నరేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం ఉన్న పట్ట స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కానందున అక్కడి నుండే ఈ డబ్ల్యు ఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే పాఠశాల నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఆదేశించారు. స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలకు వెళ్లే రహదారి , పరిసరాలను పరిశీలించారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

# దేశ రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలి

**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జెవి చలపతిరావు**




**కోదాడ, సెప్టెంబర్ 25(నినాదం):**
ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో గురువారం ప్రారంభించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ బిగిపిడికిలి జండాను ఆవిష్కరణ చేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అఖిల భారత రైతుకూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. సిపిఐ(ఎంఎల్) న్యూడ మోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి చలపతిరావు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. . ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలన్నారు. భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల సత్యం, గౌర్రెపాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరా వత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్ పాల్గొన్నారు.

# సమన్వయంతోనే రుణ లక్ష్యం సాధ్యం

**ప్రాధాన్యతా రంగాలకు అధిక రుణాలు ఇవ్వాలి**

**లబ్ధిదారులకు జాప్యం లేకుండా రుణాలు అందించాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రుణ లక్ష్య సాధనకు సమన్వయం అవసరమని జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారులతో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణ లక్ష్యం 1221.72 కోట్లు కాగా అందులో 136.74 కోట్లు రుణ లక్ష్యం సాధించారన్నారు. రుణ లక్ష్య సాధనలో మరింత ప్రగతి సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలో పంట రుణాలు, ఎం.ఎస్.ఎం.ఈ, హౌసింగ్, ఎడ్యుకేషన్, వ్యవసాయ రుణాలను సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా రుణాలు అందించాలని అన్నారు. ఆయా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న యూనిట్లను బ్యాంకు అధికారులతో తరుచూ సంప్రదించి రుణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో లబ్దిదారులకు అవగాహనపరిచే కార్యక్రమాలు చేపట్టాల న్నారు. జిల్లాలో రైతు వేదికలు ఉన్నాయని ప్రతినెల సమావేశాలు చేపట్టి రుణ ప్రగతి పెంచేందుకు మండల స్థాయి అధికారులకు కృషి చేయాలని అన్నారు. అత్యధికంగా పంట రుణాలు ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అదే విధంగా కోళ్ల ఫారాలు నెలకొల్పుకునేందుకు సెరికల్చర్ చేపట్టేందుకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో వీధి వ్యాపారులకు రుణాలు సకాలంలో ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా రుణ లక్ష్యాలను పెంచుతూ ఇదే దిశగా రుణాలను పెంచుతూ అత్యధిక మంది నిరుపేదలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు సహకరించాలన్నారు. రికవరీ శాతం పెంచినపుడే బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తాయని అధికారులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళ శక్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు మోడల్ సి ఎస్ సి సెంటర్స్ ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విదంగా రుణాలు పొందిన లబ్ధిదారులకు అధికారులు వెన్నంటి ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్.బి.ఐ. ఎల్.డి.ఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, యూబీఐ డిజిఎం, టిజిబి ఆర్ ఎం, జిల్లా అధికారులు, ఎల్.డి.ఎం. ఎ.తిరుపతి బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక అరాచక పాలన నడుస్తుంది

**ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25(నినాదం):** దామరచర్ల మండలంలో కొత్తపేట సాయి సిద్దు అనే గిరిజన యువకుడిని ఇంటి నుండి పోలీసులు తీసుకెళ్లి స్టేషన్ లో దారుణంగా కొట్టడం చట్టరీత్యా నేరమని ఆయన చేసిన తప్పులు ఏమైనా ఉంటే కేసు పెట్టి రిమాండ్ పంపాలని కొట్టడం నేరమని దీనికి పాలక ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్రనాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం యూరియా లారీ పక్కదోవ పట్టించే విషయంలో గిరిజన నాగు నాయక్ పోలీస్ ను రాజకీయ కోణంగా చిత్రీకరించి గిరిజన మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం అదేవిధంగా అడవిదేవులపల్లి మండలంలో యూరియా కోసం పాతులోతు దస్లి అనే గిరిజన మహిళ లైన్లో నిలబడి తోపులాటలో స్పృహతప్పి పడిపోయి మరణించడం చాలా బాధాకరమైన విషయం దీనికి ప్రభుత్వ వైఫల్యమే ప్రధాన కారణమని వారన్నారు. గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వాన్ని కి పడుతుందని భవిష్యత్తులో ఇలాగే గిరిజన ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే జరగబోయే ప్రజా తిరుగుబాటుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది అని గిరిజన సంఘం తీవ్రంగా హెచ్చరిస్తున్నాం.

ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ పాపా నాయక్ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, మాలోత్ వినోద్ నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బి నాగేశ్వరరావు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాంతారావు, హనుమంతు నాయక్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి



**మహాదేవపూర్ సెప్టెంబర్ 25, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ అధ్యక్షులుగా, బిజెపి హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్తగా పనిచేశారని, మొదట కొద్ది మంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక ప్రచార స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడి ఏకాత్మత మానవతావాదం శంకరాచార్య జీవిత చరిత్ర వంటి పుస్తకాలు రచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, దడిగెల వెంకటేష్, శంకర్, శ్రవణ్, మహేష్, రాకేష్, హరితో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంబాడీల సంస్కృతికి ప్రతీక బోగ్ బండారో

**ఘనంగా నిర్వహించిన లంబాడీలు**

**తరాలు మారుతున్నా కట్టుబాట్లు మారలే**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**







**మహాముత్తారం, సెప్టెంబర్ 25, (నినాదం):**
గిరిజనుల ఆరాధ్యదైవమైన బాలాజీ హేమా సాత్ మహారాజ్ -జగ దాంబ బోగ్ బండారోను జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం బోర్లగూడెం తండా వాసులు గురువారం ఘనంగా నిర్వహించారు. లంబా డీలు సంప్రదాయ ప్రకారం తొమ్మిది పొయ్యిలపై వంటలు వండి దేవతలకు నైవేద్యం సమర్పిం చారు.శ్రీరాం మహారాజ్ కి (చుర్మో), బాలాజీకి (పప్పుచారు), హనుమాన్ కి (చుర్మో), లకన్ గిరి మహారాజ్‌కి (జల్ బోగ్) హేమా సాత్ మహారాజ్ కి (బండారో), సేవాలాల్ మహారాజ్ కి (కడావో), మేరామా యాడీకి (ఖీర్), సరస్వతికి (చుర్మో), వాగోబాకు (చుర్మో) తయారు చేసి నైవేద్యాలను సమ ర్పించారు. సరిహద్దు మండలాలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో పూజారి హట్కర్ శ్రీరామ్ నాయక్, అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్, లావుడియా రామ్ సింగ్, హట్కర్ శ్రీరామ్, ముక్లోత్ సీతు నాయక్, హట్కర్ బావు సింగ్ నాయక్, అజ్మీరా డాకు నాయక్, బానోత్ రాజు నాయక్, భూక్యా రాంలాల్ నాయక్, లావుడి యా బికోజి, అజ్మీర ధరంసింగ్, లావుడియ రమేష్, ముక్లోత్ వెంకట్రాం, గంట కొండారెడ్డి, ఠాకూర్ లక్ష్మణ్, లావుడియా రవి,హలవత్ భాస్కర్ ప్రజలు పాల్గొన్నారు. బోగ్ భండారో భక్తులకు స్వర్గీయ ముకులోత్ సమ్మయ్య నాయక్ జ్ఞాపకార్థం కుమారులు ముకులోత్ వెంకట్రాం, సంతోష్ టీ షర్టులను పంపిణీ చేశారు. పాశ్చాత్య నాగరికతకు అలవాటు పడుతున్నా ఇంకా లంబాడీలు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటున్నారని, బోగ్ బండారో లంబాడీల సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండలం బోర్లగూడెంలో గురువారం లంబాడీలు అత్యంత వైభవంగా నిర్వహించిన బోగ్ బండారో వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు లంబాడీ తండా పెద్దలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడీలు కట్టుబాట్లు ఎంతో గొప్పవని నేటికి వాటిని పాటిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా లంబాడీల ఆరాధ్యదైవమైన శ్రీ బాలాజీ శ్రీశ్రీ హేమాసాత్ మహారాజ్ జగదాంబ దర్శించుకుని పూజలు చేశారు.

## తొలి ప్రయత్నంలో గ్రూప్-1 ఎటిఓ ఉద్యోగం సాధించిన జువేరియా



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25( నినాదం):**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ ఒన్ అర్హత పరీక్షలో మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన జూవేరియా 21 సంవత్సరాలలోనే తొలి ప్రయత్నంతో గ్రూప్ 1 ర్యాంక్ సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్(ఏటీఓ)గా నియామాక ఉత్తర్వు పొందారు. ఇన్నాళ్లు కోర్టుల్లో ఉన్న గ్రూప్ సమస్య సమసిపోవడంతో నియామకాలు జరిగాయి. జువేరియా గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మల్టీ జోన్ పరిధిలో- 2 పరిధిలో 162వ ర్యాంకు, మైనార్టీ విభాగంలో 7వ ర్యాంకు సాధించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే మహమ్మద్ మౌజంఅలీ, అమీనాబీ రెండో కూతురు జువేరియా మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ కైరేలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఎల్కేజీ నుంచి ఏడో తరగతి వరకు అభ్యసించారు. 8 తరగతి నుంచి 10 తరగతి వరకు ఆదిత్య హై స్కూల్లో చదివి 10/10 జీపీఏ సాధించారు. కెఎల్ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి లో 989 మార్కులు సాధించి కేంద్ర ప్రభుత్వం నుండి మూడు సంవత్సరాలకు 3 లక్ష రూపాయల మెరిట్ స్కాలర్ షిప్ జువేరియా డిగ్రీ విద్యానభ్యసించారు. హైదరాబాద్ కోఠీ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మ్యాథ్స్ లో గోల్డ్ మెడల్ సాధించి యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్ చే మెడల్ పొందారు. 2023 సంవత్సరంలో డిగ్రీ పూర్తి కాగానే గ్రూప్ 1 పరీక్ష రాసి ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండా స్వతహాగా ఇంటి వద్దనే ప్రిపేర్ అయ్యారు. తుది ఫలితాలలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ఉద్యోగం సాధించారు.

## ఆర్డిఓగా అశోక్ నాయక్

**-ప్రభుత్వ కోచింగ్ సెంటర్లో శిక్షణ**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25( నినాదం):**
నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలోని దామరచర్ల పార్వూనాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోనీ దుబ్బతండా కు చెందిన తేజావత్ అశోక్ నాయక్ నిన్న విడుదల అయిన గ్రూప్ ఒన్ ఫలితాల్లో ఆర్డిఓ గా నియామకమయ్యారు.మారుమూల గిరిజన తండాలు చెందిన అశోక్ నాయక్ తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు.అశోక్ నాయక్ 1నుండి 7వ తరగతి వరకు నేతాజీ హైస్కూల్ దామరచర్లలో చదవగా 8నుండి 10వరకు గిరిజన గురుకుల పాఠశాల అవంతిపురంలో చదివారు.పాలిటెక్నిక్ కోర్సును సనా కళాశాల కోదాడలో పూర్తి చేయగా బిటెక్ ను ధృవ కళాశాల హైదరాబాద్ లో పూర్తి చేశారు.అనంతరం సివిల్స్ లక్ష్యంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజేంద్ర నగర్ లో ఏర్పాటు చేసిన కోచింగ్ లో శిక్షణ పొంది ఇటీవల విడుదల చేసిన గ్రూప్ ఒన్ లో ఎంపికయ్యారు.ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఆర్థిక సహాయం అందజేత



**హుజూర్ నగర్, నేరేడు చర్ల సెప్టెంబర్ 25 (నినాదం):**
స్థానిక నేరేడుచర్ల మండలం జానల్దీన్న గ్రామ పంచాయతీ పరిధిలోనీ కార్పెంటర్ పనిచేసుకొనే కేశవరపు శ్రీనివాస్ గత సంవత్సరం క్రితం యాక్సిడెంట్ జరిగినది.హైదరాబాద్ హాస్పిట ల్‌లో చికిత్స తరువాత నెల క్రితం తన కుడి కా లుని తొలగించిన విషయం తెలుసుకొని హుజు ర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ గురువారం శ్రీనివాస్ ఇంటి కి వెళ్లి పరామర్శించి పదివేల రూపాయలు మరియు రానున్న దసరా పండగ సందర్భంగా తన కూతురికి కొత్త బట్టలు స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ... మనం చేసే చిన్న సాయం వలన ఈ ప్రపంచం ఏమి మారిపోదు కానీ.. సాయం పొందిన వారి ప్రపంచం కచ్చితంగా మారుతుంది అని ఆ ప్రపంచంలో మీ స్థానం ప్రత్యేకంగా మిగులుతుంది కాబట్టి దాతలు ముందుకు వచ్చి శ్రీనివాస్ కుటుంబానికి సహా యం చెయ్యాలి అని కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు దాతల నుండి సహాయం కావాలి అని తనకు ఎవరైనా రోబోటిక్ కాలు తీసుకోవడానికి సహాయపడగల రు అని అభ్యరించారు.ఈ కార్యక్రమం లో సామజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి,సారెడ్డి సుబ్బారెడ్డి,ఒగ్గు రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మునుగోడు సెప్టెంబర్ 25 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం లో,నూతనంగా ఏర్పాటైన గట్టుపల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రేవెన్యూ అధికారులను ఆదేశించారు గురువారం ఆమె గట్టుపల్ తహసిల్దార్, కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.గట్టుపల్ మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని, ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అయితే ప్రస్తుతం గుర్తించిన స్థలం అనువుగా లేనందున మరో స్థలాన్ని వెంటనే గుర్తించి మ్యాప్ తో సహా సమర్పించాలని చండూర్ ఆర్డీవో శ్రీదేవి ని ఆదేశించారు. స్థలం గుర్తింపు తర్వాత ఆయా ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రాములు, ఎంపీడీవో వరలక్ష్మి, తదితరులు ఉన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది

# గత బిఆర్ఎస్ ప్రభుత్వమే

**మొగలాయి కోట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కిరణ్ రెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 25 (నినాదం):**
గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, బిఆర్ఎస్ ను వద్దని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అనంతగిరి మం డలం మొగలాయి కోట కాంగ్రె స్ పార్టీ మండల కార్యదర్శి సిం గారెడ్డి కిరణ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... కాం గ్రెస్ ప్రభుత్వం పై అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేసిన ఆరోప ణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ నిధుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయ కులకు లేదని మండిపడ్డారు. గత ప్రభు త్వం చేసిన అప్పుల కిస్తీలు మిత్తిలే ఎక్కు వగా ఉన్నాయని గుర్తు చేశారు . గడ్డు పరిస్థితుల్లో కొన్ని ముఖ్యమైన స్కీములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చే స్తుం ద ని అ న్నా రు. గ త ప్రభుత్వం రూ.40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెడితే.. వాటిలో ఇప్పటివర కూ రూ.12 వేల కోట్లు క్లియర్ చేశారని తెలి పారు. అలాగే 3,69,200 మంది రెగ్యులర్ ఎంప్లాయిస్కు, 2.86 లక్షల మంది పెన్షన ర్లకు మొదటి తేదీనే శాలరీలు వేస్తున్నారని చెప్పా రు. వాటి తోపాటు రైతు భరోసాకు రూ.7,628 కోట్లు ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కాం గ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని అన్నారు రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ ఏక కాలంలో చేసి తీరిందని తెలిపారు. మీ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా మారిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను పద్మావతి రెడ్డి మంజూరు చేసింది.

## రైలు కింద పడి వ్యక్తి మృతి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నినాదం ):**
రైలు కింద పడి మృతి చెందిన సంఘ టన బుధవారంసాయంత్రం చోటు చేసుకుంది. వివరాలు ల్లోకి వెళ్తే బుధవారం సాయంత్రం21.15 గంట లకు ముందు అందాజా 40 సంవ త్సరాల వయస్సు గల గుర్తుతెలియని మగమనిషి అతనికి కలిగిన ఏవో గుర్తుతెలియని బాధల వలన కానీ లేక మరే ఇతర కారణాల వలన జీవితంపై విరక్తి చెంది చావాలని ఉద్దేశంతో మిర్యాలగూడ- కొండ్ర పోల్ రైల్వే స్టేషన్ల మధ్యన రైలు పట్టాల పైకి వచ్చి చర్లపల్లి నుండి చెన్నై వైపు వెళ్తున్న చెన్నై ఎక్స్ ప్రెస్ రన్నింగ్ రైలు కు ఎదురుగా వెళ్ల గా తలకు బలమైన గాయం కాగా 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించినాడు. కొలముఖం, తెలుపు రంగు ,ఎత్తు దాదాపు 5.6 అడుగులు కలడు మృతుడు తెలుపు రంగు షర్టు ఆఫ్ బనియన్ బ్లూ కలర్ జీన్స్ పాయింట్ ధరించి ఉన్నాడు ఈ సంఘటన పైన నల్గొండ రైల్వే స్టేషన్ స్టేషన్ మాస్టర్ అయినా రామారావు గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లగొండ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ బొడిగె రామకృష్ణ గారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సాఫీగా యూరియా టోకెన్లు పంపిణీ



**నూతనకల్ సెప్టెంబర్ 25 (నినాదం):**
యూరియా కోసం గత కొన్ని రోజులుగా ధర్నాలు, రాస్తారోకోలు, తోపులాటల మధ్య టోకేన్లు పంపిణీ కొనసాగింది.ఇప్పుడు అవన్నీ గొడవలు లేకుండా ఉన్నత అధికారుల పక్క పర్యవేక్షణతో రైతు వేదిక క్లస్టర్ వారీగా రైతులకు టోకెన్ ఇచ్చి బస్తాల సరిఫరా చేయబోతున్నారు. నూతనకల్ క్లస్టర్ పరిధిలో గురువారం చిల్పకుంట్ల,ఎర్రపహాడ్ గ్రామాలకు చెందిన రైతులకు 25 తేదీన వ్యవసాయ అధికారులు టోకెన్లు ఇచ్చారు.శనివారం నాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు యూరియా బస్తా ఇవ్వనున్నట్లు తెలిపారు.

## గ్రూప్ -1 ఫలితాలలో సత్తా చాటిన మండల వాసి



**కోదాడ, సెప్టెంబర్ 25(నినాదం):**
రాష్ట్రంలో 562 గ్రూప్-1 (తెలంగాణ గ్రూప్-1 ఫలితాలు) ఎంపిక అభ్యర్థుల జాబితాను బుధవారం అర్ధరాత్రి టీజీపీఎస్సీ ప్రకటించింది. అభ్యర్థులు ఎంపిక చేసుకున్న పోస్టుల ప్రాధాన్య క్రమం, ప్రధా పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్, రిజర్వేషన్, రోస్టర్ ఆధారంగా ఆయా పోస్టులకు ఎంపికైన వారి వివరాలు చేసిన. మొత్తం 563 పోస్టుల్లో 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం (బుర్రా వెంకటేశం) తెలిపారు. ఫలితాలలో సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన చట్టు అచ్చయ్య సీతమ్మల కుమార్తె చట్టు భవాని డీఎస్పీగా ఉద్యోగం సాధించారు . ప్రస్తుతం ఆర్ అండ్ బి ఏ ఏ ఈ గా మేడ్చల్ మల్కాజిగిరిలో విధులు నిర్వర్తిస్తున్నారు.ఉద్యోగరీత్యా ప్రజలకు సేవలు అందిస్తూనే ఆమె గ్రూపు- 1కు ప్రిపేర్ అయ్యారు. భవాని అన్నయ్య కూడా ప్రస్తుతం హైదరాబాద్ ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్నారు. భవానిడీఎస్పీగా సెలెక్ట్ కావడంతో వాయిల సింగారం గ్రామంలోని ప్రజలందరూ భవానికి అభినందనలు తెలిపారు. సోషల్ మీడియా వేదిక కూడా పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నారు.

దత్తాత్రేయ ఆలయంలో

# మంత్రి శ్రీధర్ బాబు హోమం





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హోమాలు నిర్వహించారు. గురువారం దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గ్రామ ప్రజలతో కలిసి గణపతి హోమం, నవగ్రహా హోమం, మహాచండీ యాగం నిర్వహించారు. లోక మాత అయిన శ్రీ దుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని,సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు, అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 లో ఆర్డీవో ఉద్యోగం సాధించిన అశోక్ నాయక్ సన్మానం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 25 (నినాదం):**
టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష తుది పలితాలు ప్రకటించగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ దామచర్ల మండలం పరిధిలో పర్తునాయక్ తండా గ్రామపంచాయతీ దుబ్బ తండా చెందిన తేజావత్ అశోక్ నాయక్ గ్రూప్ -1 లో ఆర్డీవో గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం అశోక్ నాయక్ కు పర్తు నాయక్ తండా గ్రామపంచాయతీ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద గిరిజన అధికారులు సంఘ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఎంఈఓ అడావత్ జయత్ రామ్. స్పెషల్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మట్టపల్లి శ్రీధర్ గౌడ్. కేతావత్ సీతారా మ్. బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 25 (నినాదం): లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటా యిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మద్యం షాపులు కేటాయించే సమ యంలో గౌడ కులస్థులకు 15శాతం, ఎస్సీలకు 10శాతం,ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్థు లకు షాపు నెం.లను, ఎస్సీలకు షాపు నెం.లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు. జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని,ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యూల్‌ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.జిల్లా అబ్కారీ శాఖ సూపరింటెంట్ మహిపాల్ రెడ్డి,బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,ఎస్సీ సంక్షే మ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీ.ఐ నాగేశ్వరరావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని ప్రతివ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలి

### దీనదయాల్ అంత్యోదయ సిద్ధాంతమే ప్రేరణ

### బి.జె.పి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 25 (నినాదం): దేశంలోని ప్రతి భారతీయుడికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించడమే అంత్యోదయ సిద్ధాంతమని, అట్టి సిద్ధాంతాన్ని రూపొందించిన పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయుని ప్రేరణగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు భారతీయ జనతా పార్టీ మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు.బి.జె.పి వ్యవస్థాపక అధ్యక్షులు పండిట్ దీనదయాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాపార్టీ కార్యాలయంలో అంత్యోదయ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలిగేలా జి.ఎస్.టి స్లాబులను తగ్గించి,నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు లభించే విధంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని కొనియాడారు. గతంలో సిమెంటుపై 29 శాతం పన్ను ఉండగా దానిని 18శాతానికి తగ్గించి బడుగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేయిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎరువులు,యూరియాపై 12 శాతం ఉన్న పన్నును 5 శాతానికి తగ్గించి రైతన్నకు కొనుగోలు భారాన్ని తగ్గించి, రైతు పక్షపాతిగా కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.దేశంలో అబద్ధాలు ప్రచారం చేస్తూ,దేశ మనుగడకు కాంగ్రెస్ పార్టీ ప్రమాదంగా మారిందని,అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం, కడారి అశోకరావు, ఠాకూర్ రాంసింగ్, జంగ చక్రధరరెడ్డి,మౌఠం నర్సింగం, పర్శ సమయ్య,అక్కెపల్లి క్రాంతికుమార్,బెజ్జంకి దిలీప్ కుమార్, మోర మనోహర్,రేవెల్లి సందీప్, చాతరాజు రమేష్,బండ కరుణాకర్, జెట్టి రాజు,కాసనగొట్లు విజయ్,కుక్క వంశీ,ఎం.డి ఫహీం,ముస్త్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతి రోజున మొక్కలు నాటిన కందుల

### రామగుండం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి



గోదావరిఖని సెప్టెంబర్ 25 (నినాదం): పండిత్ దీన్ దయాల్ జయంతి సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమములో భాగంగా,బీజేపీ లక్ష్మీ నగర్ మండల శాఖ 224 వ బూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింధి.ఈ కార్యక్రమములో రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కంధుల సంధ్యా రాణి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్ ,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి,లక్ష్మినగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ ,మాజీ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్ ,మండల జనరల్ సెక్రటరీ వేరబోయిన శ్రీనివాస్ ,బీజేపీ సీనియర్ నాయకులు కుక్కడపు మురళి ,జక్కుల ఐలయ్య ,మెరుగు శ్రీనివాస్ ,దండు సాయి పవన్ ,సిలారపు కళ్యాణ్ సుమంత్,శివ,ప్రణీత్,సంపత్, రాహుల్క,ల్యాణ్,మనోహర్, హిమాన్ష్ తధితరులు పాల్గొన్నారు.

## అంతర్గంలో దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి



గోదావరిఖని సెప్టెంబర్ 25 (నినాదం): అమ్మ పేరు తో ఒక చెట్టు నాటాలని ప్రధాని మోడి ఇచ్చిన పిలుపు లో భాగంగా దేశ సేవనే జీవన కార్యంగా స్వీకరించి ఏకాత్మతా మానవతావాదసిద్ధాంత కర్త అంత్యోదయ స్ఫూర్తిప్రదాత కార్యకర్తల మనోహృదయలలో చెరగని ముద్ర వేసుకున్న ప్రపంచం లోనే అతి పెద్దపార్టీ గ అవతరించిన బీజేపీకి పటిష్ట పునాదులు వేసిన మహా నేత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి 109 వ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంతర్గం బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో గోలివాడ గ్రామంలో చెట్లు నాటడం జరిగింది..అమ్మ పేరు తో ఒక చెట్టు కార్యక్రమం లో భాగంగా ఆ మహనీయునికి శతకోటి వందనాలు తెలిపారు. ఆ రోజు ఆ మహనీయులు చూపెట్టిన దారిలో బీజేపీ కార్యకర్తలు నడుచుకోవాలని , హైందవ ధర్మం కోసం పాటు పడాలని అన్నారు... ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి లక్ష్మణ్, బాలసాని సత్యం గౌడ్, మాడ ప్రభాకర్ రెడ్డి, బొబ్బిలి రాము గౌడ్, తోటడి శ్రీనివాస్, దర్శి రవీందర్, దుంపేటి రాజు, తీగుట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



మంథని టౌన్ సెప్టెంబర్ 25 (నినాదం): మంథని పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో సేవా పక్వాడ 2025 లో భాగంగా కేంద్ర, రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ నాంపల్లి రమేష్ ఆధ్వర్యంలో గురువారం భారతీయ జన సంఘ్ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఆధ్యాత్మికతనే ఆలంబనగా మనిషి మనిషిగా ఎదగడమే లక్ష్యంగా ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రబోధించిన మహర్షి అని గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన గొప్ప వ్యక్తి దీన్ దయాల్ అని వారు కొనియాడారు. విదేశీ విధానాలపై మన దేశం ఆధారపడకుండా స్వదేశీయ భావనలతో స్వాలంబన దిశగా సాగడమే నిజమైన అభివృద్ధి అని సూచించిన మార్గదర్శి అని తెలిపారు. భారతీయ జనసంఘ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మనస్సు మాంజలులు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్ , కోకన్వీనర్ బోయిని నారాయణ, నారమల్ల కృష్ణ,సామల అశోక్, ఎడ్ల సాగర్ ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏటిసి సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని సెప్టెంబర్ 25 (నినాదం): రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామ గుండం ఏటీసీ సెంటర్ ను సందర్శించారు. రేపు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏటిసి సెంటర్‌లను ప్రారంభించ నున్న నేపథ్యంలో, మన రామ గుండం ఏటిసి సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రామగుండం ప్రాంతానికి ఏటిసి సెంటర్ ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్తులో ఈ సెంటర్ ద్వారా మరిన్ని సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 2025-27 వైన్స్ షాపుల వేలానికి నోటిఫికేషన్



నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 25(నినాదం) : 2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారుగురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో నల్గొండ జిల్లాలోని (154 ) వైన్ షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు నిర్వహించారు. వీటికి శుక్రవారం నోటిఫికే షన్ జారీ చేయనున్నారు. మొత్తం 154 షాపుల కు గాను గౌడ వర్గానికి 34,ఎస్ సి లకు 14,ఎస్ టి లకు 4 షాపులను లాటరీ ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. తక్కినవి ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరీ లో కేటాయించినట్లు వెల్లడించారు.జిల్లా ఎక్సైజ్ సుపరింటిండెంట్ సంతోష్, బిసి సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ,గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు హాజరయ్యారు.

# అంత్యోదయ సిద్ధాంతకర్త దీన్ దయాళ్

### కన్వీనర్లు నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

### ఘనంగా దీన్ దయాళ్ జయంతి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 25 (నినాదం): అంత్యోదయ సిద్ధాంతకర్త దీన్ దయాళ్ అని భార తీయ జనతా పార్టీ సేవా పక్వాడ అభియాన్ జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్ మిట్ట ప ల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చౌదరి మ హేందర్ లు అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో పం డిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పుర స్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశంలో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిత్ దీన్ దయా ళ్ అని కొనియాడారు. వారి ఆశయాలు కొనసాగిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజె పి శ్రేణులు కందుల శ్రీనివాస్, కొల్లూరు సంతోష్, కోట నాగేశ్వర్, సంతోష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎల్లం కి రాజు, చిటవేణి సదయ్య, వలస సాయి కిరణ్, గుడ్ల వెంకటేష్, భూసారపు సంపత్, రామిడి రవీం దర్ తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప సామాజికవేత్త

### - బిజెపి నాయకులు సోమారపు లావణ్య



గోదావరిఖని సెప్టెంబర్ 25 (నినాదం): పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానిక బిజెపి నాయకులు పూలమాల వేసి వారి కి నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిజెపి పెద్దపెల్లి జిల్లా నాయకులు సోమారపు లావణ్య మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప భారతీయ తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, పాత్రికేయుడు, సామాజికవేత్త, రాజకీయ శాస్త్రవేత్త, భారతీయ జనసంఘ్ పార్టీ పూర్వ అధ్యక్షులు మరియు బిజెపి పార్టీ సిద్ధాంతమైన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయను ప్రవచించిన పండిత్ దీన్ దయల్ గారు అని వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరడం జరిగింది. అదే విదంగా సుల్వ లక్ష్మినర్సయ గారుమాటాడతూ దేశం అంత వారి శత జయంతి ఉత్సవాలు మన దేశా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న యి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుల్వ లక్ష్మీ నరసయ్య, మహవది రామన్న, సోమారపు అరుణ్ కుమార్, అడ్వకేట్ సీతకారి చంద్రశేఖర్ , ఎయిర్టెల్ సునీల్,ఆరె మధు, రాజమల్లు, శ్రవణ్, కుమారస్వామీ బూడిదసతీష్ ,సతీష్ బూడిద రమేష్ ,మేడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మీకు అండగా నేనున్నా న్యాయం జరిగేలా చూస్తా

### -రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



మంథని సెప్టెంబర్ 25వ( నినాదం): మీకు అండగా నేను ఉన్న న్యాయం జరిగేలా చూస్తా అని ఆర్ అండ్ ర్ ప్యాకేజీ లద్నాపూర్ గ్రామస్తులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. గురువారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని లద్నాపూర్ గ్రామస్తులు మంత్రిని కలిసి గ్రామంలో మిగిలి ఉన్న 253 మంది గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరారు. వెంటనే మంత్రి శ్రీధర్ బాబు మీ సమస్యకు సంబంధించి పూర్తి బాధ్యత నాది అని ఆనాడు మీతో పాటు పోరాటంలో నేను కూడా పాల్గొన్నానని మీతో పాటు ధర్నాలో నేను కూర్చున్నానని న్యాయం జరిగేలా పార్టీలకు అతీతంగా కలిసి మెలిసి పని చేద్దాం మీకు అండగా నేనుంటానని భరోసా కల్పించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జేఏసీ నాయకులు



నిర్మల్ ప్రతినిధి, దిలావర్పూర్ సెప్టెంబర్ 25: మండలకేంద్రంలో ఇథనాల్ ఫ్యాక్టరీని శాశ్వతంగా రద్దు చేసే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా, సమాయత్తంగా ఉండాలని జేఏసీ నాయకులు గట్టిగా పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో గురువారం రోజున జరిగిన సమావేశంతో పాటు, దిలావర్‌పూర్ గ్రామస్తులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలోనూ జేఏసీ నాయకులు ప్రజలకు భవిష్యత్తు కార్యాచరణ గురించి వివరించారు.జేఏసీ నాయకులు కన్నెగంటి రవి మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ బన్సపల్లి, గుండంపల్లి, దిలావర్‌పూర్,లోలం గ్రామాల ప్రజలు చేసిన అపూర్వమైన పోరాటం, ముఖ్యంగా బైంసా రహదారిని దిగ్బంధం చేయడం వంటి వీరోచిత చర్యల ఫలితంగానే అప్పటి ప్రభుత్వం తాత్కాలికంగా దిగొచ్చి ఫ్యాక్టరీ పనులను నిలిపివేసిందని గుర్తు చేశారు. అయితే, ఇది కేవలం నామమాత్రపు నిలుపుదల మాత్రమేనని, ఫ్యాక్టరీకి సంబంధించిన శాశ్వత రద్దు కాదని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల ఆగ్రహం చల్లార్చి, ఎన్నికల అనంతరం మళ్లీ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించే అవకాశం ఉందని, ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడవచ్చని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ప్రజలు ఈ విషయంపై ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, ప్రభుత్వం లేదా ఫ్యాక్టరీ యాజమాన్యం తమ ప్రయత్నాలను మళ్లీ ప్రారంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే, మండల ప్రజలు ఫ్యాక్టరీ పూర్తిగా రద్దయ్యే వరకు నిరంతరం అప్రమత్తంగా, సమాయత్తంగా ఉండి, అవసరమైతే మరో పోరాటానికి సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని రవి సూచించారు.ఈ నేపథ్యంలోనే, సమీపిస్తున్న స్థానిక ఎన్నికలను ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాటానికి ఒక ముఖ్యమైన వేదికగా మార్చుకోవాలని జేఏసీ ప్రణాళిక రూపొందించింది. ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడేందుకు మద్దతుగా నిలిచే ఏకగ్రీవ అభ్యర్థిని ఎన్నుకోవాలని జేఏసీ నాయకులు గ్రామ ప్రజలకు సూచించారు. ఈ ఏకగ్రీవ అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా ఫ్యాక్టరీ పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా కృషి చేసేందుకు సమాయత్తం చేయాలని కోరారు.

# యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన

### - సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25(నినాదం): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు నివాసంలో గురువారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే, భాజపా నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన అంత్యోదయ మరియు ఏకాత్మక మానవ వాదం అనే నినాదాల స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ పని చేస్తుందన్నారు. సమాజంలో చిట్టచివరనున్న వ్యక్తి జీవితాల్లో కూడా వెలుగులు ఉదయించాలనే సంకల్పంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వారి ఆశయ సాధనకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన అనే కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా కాగజ్ నగర్ పట్టణంలో నిరుద్యోగ యువతి యువకులకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు పీజీ చేసిన యువతకు ఉచిత భోజనంతో పాటుగా వసతి సదుపాయం కల్పించి, ప్రత్యేక నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన లక్ష్యంతో శిక్షణ సంస్థను కాగజ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, కాగజ్ నగర్ పట్టణంలోని తన కార్యాలయాన్ని సంప్రదించి నిరుద్యోగ యువతి యువకులు తమ పేర్లను నమోదు చేసుకుని ఈ పథకం ద్వారా లబ్ది పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు కుంచాల విజయ్, పెద్ది హరీష్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### -ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్



మంథని సెప్టెంబర్ 25 (నినాదం): ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్ట్ లు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ దీక్షిత్ 120 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి ఆరోగ్య సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మంథని ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులతో పాటు స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువు విక్రయదారుల లైసెన్స్ రద్దు



కాగజ్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 25(నినాదం): కొద్దీ రోజుల క్రితం ఫెర్టిలైజర్ షాపులకు చెందిన యజమా నులు అర్ధరాత్రి యూరియా సరఫరా చేసిన విక్రయించి నందుగాను వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో పూర్తి విచారణ చేపట్టి కౌటాల మండలం శీర్షా గ్రామానికి చెందిన కొండయ్య ట్రేడర్స్ ఆంజనేయ ట్రేడర్స్ సిర్పూర్ మండలంలోని భూపాలపట్నం గ్రామం శ్రీనివాస ఫెర్టిలైజర్స్ డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం జరిగిందని ఏడిఏ కాగజ్ నగర్ డివిజన్ మనోహర్ తెలిపారు డీలర్లు యూరియా ఎరువులు వచ్చిన స్టాక్ ను వ్యవసాయ అధికారుల సమక్షంలో పంపిన కార్యక్రమం చేయాలని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని సమాచారం లేకుండా యూరియా పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి వారి యొక్క లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు

## అమ్మ పేరుతో మొక్క నాటిన బిజెపి ఉపాధ్యక్షురాలు నిర్మల గౌడ్



సుల్తానాబాద్, సెప్టెంబర్ 25(నినాదం): అమ్మ పేరుతో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలు నిర్మల గౌడ్, కాసగోని రాజేశ్వరమ్మ, శ్యామల మొక్కను నాటారు. గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామంలో ప్రధా నమంత్రి మోడీ పిలుపుమేరకు సేవ పక్వాడ్ అ భినయ్ కార్యక్ర మంలోభాగంగా మహిళ కార్య కర్తలు కలిసి ఇంటి ఆవరణలో ఒక మొక్క నా టారు.

# అదనపు కోటాకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### పెద్దపల్లి జిల్లాకు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మంజూరు

### రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం శ్రేణులు



సుల్తానాబాద్, సెప్టెంబర్ 25(నినాదం): పెద్దపల్లి జిల్లాకు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మంజూరుకు సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయ రమణారావు కు జిల్లా,మండల రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం శ్రేణులు కృతజ్ఞతలు తెలియజేశారు.సుల్తానాబాద్ మండలం లో గత నె ల రోజులుగా బియ్యం ఎగుమతులు లేక రైస్ మి ల్లులు నిలిచి పోవడంతో రైస్ మిల్లర్ల శ్రేణులు పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే, బియ్యం ఎగుమతులకు మంత్రుల సహకారంతో 50 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం కుఅనుమతి పొం దినట్టు జిల్లా, మండల రైస్ మిల్లర్ల సంక్షేమ సం ఘం సభ్యులు పేర్కొన్నారు. రబీ 24 -25 సంవ త్సరం సీజన్ కు సంబంధించి 50 వేలమెట్రిక్ ట న్నుల ధాన్యం అదనపు కోటాను పెద్దపల్లి జిల్లా కు మంజూరుకు కృషి చేసిన పౌరసరఫరాల శాఖా మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సివిల్ సప్లయ్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా, మండల రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్‌మాన్ పనులను వేగవంతం చేయాలి

### కేంద్ర కార్యదర్శి విభూ నాయర్ ఆదేశం



నిర్మల్ ప్రతినిధి సెప్టెంబరు 25(నినాదం): పీఎం జన్ మన్ (ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ కలెక్టర్లను ఆదేశించారు. గిరిజన ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పీఎం జన్ మన్ కార్యక్రమం అమలుపై ఆయన గురువారం ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని పలువురు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విభూ నాయర్ మాట్లాడుతూ, కలెక్టర్లు వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆధార్ కార్డుల నమోదు, ఆయుష్ కార్డులు, జన్ ధన్ ఖాతాల వినియోగం, పక్కా గృహాల నిర్మాణం, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలని చెప్పారు. అలాగే ఆది కర్మయోగి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశిస్తూ, స్థల సేకరణ, మౌలిక వసతుల నిర్మాణ పురోగతి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీఎం జుగా, దర్తి అబా, ఆది కర్మయోగి కార్యక్రమాల్లోని అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వివరాలు వెల్లడిస్తూ, జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆది కర్మయోగి కింద 9 బ్లాకులు, 32 హాబిటేషన్లలో గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ల ప్రత్యేక కార్యాచరణ అమలు పరుస్తామని తెలిపారు. అదేవిధంగా ఆది సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజన సమాజానికి నూతన అంగన్వాడీలు, వసతి గృహాలు, మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు

## పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు



**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్25 (నినాదం):** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకుహాస్టల్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి గురువారం కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి పలు అభివృద్ధి పనులకుప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు.కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే 75 లక్షలతో నిర్మించిన షాదీఖాన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు యూనిఫామ్,నోట్ పుస్తకాల పంపిణీ చేశారు.సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్ననారాయణపురం అనే కుగ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు. తల్లిదండ్రుల తాపత్రయం, కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, టీచర్స్, ప్రాంతానికి మంచి పేరు తీసుకుని రావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఆర్థికవ్యవస్థసహకరించక పోయినా గురుకులాల్లోడైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు. కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూనియర్ కళాశాల విద్యార్థి జీవితంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఇంటర్ లో బాగా చదివితే మంచి ఇంజనీరింగ్, మెడికల్, ఇతర వృత్తి నైపుణ్య కళాశాలలో సీటు లభిస్తుందని , దీని వల్ల విద్యార్థికి మంచి కెరియర్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుత సమయం చాలా కీలకమైందని దీనిని విద్యార్థులు బాగా ఉపయోగించుకొని బాగా చదువుకోవాలని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అన్న అంటే నేను ఉన్నా అంటూ





అనునిత్యం ప్రజలలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు.కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ భవనం, ఫర్నిచర్ మంజూరు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మనం ఎలా ఎక్కడ పుడుతున్నామో మన చేతిలో ఉండదని, మన భవిష్యత్తు మాత్రం మన చేతుల్లోనే ఉంటుందని అన్నారు. ఈరోజు స్టేజ్ పై ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి నేడు ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలను చూసి కష్టపడితే బాగుపడతామని ఆలోచన ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అన్నారు. ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని, కష్టపడి సాధన దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం కల్లూరు లో 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంలో సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రజల ఆరోగ్యం కోసం అందుబాటులోకి తెస్తున్న ఇండోర్ స్టేడియాన్ని ప్రజలు సద్వినియోగించుకునేలా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి పట్టణంలో జిల్లా కలెక్టర్ నిధులతో ఇండోర్ స్టేడియంలో చేస్తున్న పునరుద్ధరణ పనులను గురువారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో నూతన బ్యాడ్మింటన్ కోర్ట్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, జిమ్ గదుల్లో కల్పించిన సదుపాయాలను పరిశీలించి ప్రజల వినియోగానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా క్రీడల యువజన అధికారి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్‌కు సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం సరైన మెయింటెనెన్స్, సీటింగ్, లైటింగ్‌తో పాటు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు ఇంజినీరింగ్, క్రీడా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వీలైనంత త్వరగా అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి ప్రారంభానికి సిద్ధం చేస్తామని అధికారులు బదులిచ్చారు. డివైఎస్వో సుధీర్ రెడ్డి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరిక



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (నినాదం):** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. గురువారం పానగల్ మండల కేంద్రం, మండల పరిధిలోని బుసిరెడ్డిపల్లి గ్రామాల్లో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పంచాయతీ కార్యదర్శులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే చేయడంలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తు చేసుకున్న కుటుంబాల నుండి ఎల్ (1) కేటగిరిలో ఉన్న వారి వివరాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆన్లైన్ లో డాటా పూర్తి చేయాలన్నారు. ఈ సర్వేలో పానగల్ మండలం చాలా వెనకబడి ఉందని, వేగవంతం చేయాలని ఆదేశించారు. బుసిరెడ్డిపల్లి పంచాయతి కార్యదర్శి కి సర్వే చేయడంపై సరైన అవగాహన లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక సర్వే చేయడంలో అలసత్వం ప్రదర్శించిన కారణంతో ఆయనకు షోకాస్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఎంపిడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇసుక విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వారి నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. హౌసింగ్ పీడీ విటోభా, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడివో గోవింద రావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లోయర్ మానేరు ఆనకట్టపై శ్రమదానం నిర్వహించిన మంత్రి పొన్నం



**కరీంనగర్, సెప్టెంబర్ 25(నినాదం):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లోయర్ మానేరు ఆనకట్టపై ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ నివాదంతో పరిశుభ్రత పనుల కార్యక్రమం శ్రమదానం నిర్వహించారు. రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది విద్యార్థులు పోలీసులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనకట్టకు ఇరువైపులా గంటపాటు చీపురుతో శుభ్రం చేశారు. చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.

NINADAM CINEMA

## సమంత లగ్జరీ వాచ్..

### సోషల్ మీడియాలో హాట్ టాపిక్



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది.

మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

## షారూక్ ఖాన్‌పై పరువు నష్టం కేసు

మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు



పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.



## ఓజీలో నేహాశెట్టి స్పెషల్ సాంగ్ కట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సక్సెస్‌ఫుల్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంచగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషించారు. ఓజీ కోసం డీజే టిల్లు భామ నేహాశెట్టిపై ఓ స్పెషల్ సాంగ్ షూట్ చేశారని తెలిసిందే. ఈ విషయాన్ని ఓ ఈవెంట్‌లో నేహాశెట్టి స్వయంగా వెల్లడించింది. అయితే ఓజీ ఫైనల్ కట్‌లో మాత్రం స్పెషల్ సాంగ్ మిస్సయింది. ఇంతకీ ఈ పాటను పెట్టకపోవడం వెనుకున్న కారణమేంటనేది తెలియాల్సి ఉండగా.. దీనికి సంబంధించిన మరో కథనం నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఓజీ 2 కూడా ఉండబోతుందని సినిమా ఎండింగ్‌లో ప్రకటించారు మేకర్స్.

## వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్



ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వడ చెన్నై ఫస్ట్ పార్టులో అండ్రియా, అమీర్, కిశోర్, సముద్రఖని, ఐశ్వర్య రాజేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ డైరెక్టర్. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787